ప్రజాశక్తి
మంగళవారం 23 జనవరి 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

1500 మందికి టెర్మినేషన్ ఉత్తర్వులు

- అంగన్‌వాడీల సమ్మెపై ప్రభుత్వం సీరియస్‌గా ఉంది..
- కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అంగన్‌వాడీల సమ్మెపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందని, ప్రభుత్వం నిర్ణయించిన గడువు లోపు విధులలో చేరని 1500 మంది అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లకు సోమవారం రాత్రి నుంచి టెర్మినేషన్ ఉత్తర్వులు ఇస్తున్నట్లు కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. అంగన్‌వాడీ సమ్మెపై ప్రభుత్వం యూనియన్ నేతలతో పలు దఫాలుగా చర్చలు జరిపిందని, అయినా వర్కర్లు, హెల్పర్లు సమ్మెను విరమించలేదన్నారు. దీంతో సోమవారం ఉదయం 9.30 గంటల లోపు విధులలో చేరాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందన్నారు. లేకపోతే అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లను టెర్మినేషన్ చేయాలని ప్రభుత్వం కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చిందన్నారు. జిల్లాలో 1829 మంది అంగన్‌వాడీ వర్కర్లు, 797 మంది హెల్పర్లు, 600లకు పైగా మినీ అంగన్‌వాడీ సెంటర్ల వర్కర్లకు విధులలో చేరాలని రిజిస్టర్ పోస్టులలో నోటీసులు ఇచ్చామన్నారు. సోమవారం ఉదయం 9.30 గంటల లోపు 1,400 మంది విధులలో చేరారని, మరో 100 మంది విధులలో చేరతామని సిడిపిఒలకు సమాచారం ఇచ్చారన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువు లోపు విధులలో చేరని 1500 మంది అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లకు సోమవారం రాత్రి నుంచి టెర్మినేషన్ ఉత్తర్వులు ఇస్తున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.

అంగన్‌వాడీలపై తీవ్ర నిర్బంధం

- నోటీసులు..రాస్తారోకోలు..అరెస్టులు
- 22 పోలీస్‌స్టేషన్లలో అంగన్‌వాడీల నిర్బంధం
- మద్దతుగా ఒంగోలులో వామపక్షాల ధర్నా
- విజయవాడకు వెళ్లిన వారిని బస్సులో పలుచోట్లకు తరలింపు

అంగన్‌వాడీల అరెస్టుకు నిరసనగా ఒంగోలులోని సాగర్ సెంటర్‌లో ధర్నా చేస్తున్న వామపక్షాల నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

'జగనన్నకు చెబుదాం' పేరుతో చలో విజయవాడకు వెళుతున్న అంగన్‌వాడీలపై పోలీసులు తీవ్ర నిర్బంధం ప్రయోగించారు. వారి డిమాండ్ల పరిష్కారానికి ఎటువంటి చొరవ చూపకపోగా శాంతియుతంగా ఆందోళనలు చేస్తున్న వారిపైనే తీవ్ర నిర్బంధాన్ని మోపుతున్నారు. ముందురోజునే పోలీసులు పెద్దఎత్తున అంగన్‌వాడీల ఇళ్లకు వెళ్లి విజయవాడ వెళ్లడానికి వీల్లేందంటూ నోటీసులు అందజేశారు. కదలడానికి వీల్లేందంటూ హెచ్చరికలు జారీ చేశారు. మరో వైపు ప్రభుత్వం కూడా ఉద్యోగాలు పీకేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతోంది. అంగన్‌వాడీలను అష్ట దిగ్బంధనం చేస్తున్నారు. ఆందోళనకు నాయకత్వం వహించే సిఐటియు నేతలను, అంగన్‌వాడీ యూనియన్ నేతలను అర్ధ రాత్రి వారి ఇళ్లకు వెళ్లి అరెస్టు చేసి.. స్టేషన్లకు తరలించారు. భయభ్రాంతులకు గురిచేసే చర్యలకు దిగారు. అయినా అంగన్‌వాడీలు ఎలాంటి బెదిరింపులకు తలొగ్గలేదు. తెల్లారే సరికి ఛలో విజయవాడకు బయలుదేరారు. రైల్వే స్టేషన్లలోనూ పోలీసులు పెద్దఎత్తున కాపలా కాశారు. శింగరాయకొండ మొదలు టంగుటూరు, ఒంగోలు, చీరాల రైల్వేస్టేషన్లలో పలువురు అంగన్‌వాడీలను అదుపులోకి తీసుకుని స్టేషన్లకు తరలించారు. బస్టాండ్లలోనూ సోదాలు చేశారు. ఎక్కడికక్కడే అదుపులోకి తీసుకొని పోలీసుస్టేషన్లలో పెట్టారు. రోజంతా అక్కడే నిర్బంధించారు. రాష్ట్ర ▶ 2లో

మార్టూరు పోలీస్‌స్టేషన్ వద్ద నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీలు

అంగన్‌వాడీలను వెంటనే విడుదల చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ 8లో

మద్దిపాడు పోలీస్‌స్టేషన్‌లో ఉన్న అంగన్‌వాడీలు

పట్టాలు తప్పిన గూడ్స్

- డ్రైవర్‌కి అనుమానం వచ్చి ముందే లూప్‌లైన్‌కి మార్పు
- తప్పిన పెను ప్రమాదం

గూడ్స్ రైలుకు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ రైల్వేస్టేషన్‌లో గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. ప్రమాదాన్ని పసిగట్టిన డ్రైవర్ శింగరాయకొండ వద్దకు రాగానే లూప్‌లైన్‌లోకి మార్చారు. దీంతో లూప్‌లైన్‌లోనే రైలు పట్టాలు తప్పింది. లూప్‌లైన్‌లో పట్టాలు తప్పడంతో పెద్దప్రమాదం తప్పినట్లయింది.

నెల్లూరు వైపు నుంచి విజయవాడ వైపు వెళ్తున్న ఖాళీ గూడ్స్ రైలు వెనుక వైపున రెండో పెట్టె మధ్యలో ఒక బోల్టుతో పాటు రెండు బోగీల మధ్య ఉన్న రేకు ఏదో ప్రమాదంలో ఉందని డ్రైవర్ గ్రహించాడు. మెయిల్ లైన్‌లో వెళ్లాల్సిన రైలునూ శింగరాయకొండ వద్దకు రాగానే లూప్ లైన్‌లోకి మార్చాడు. మార్చిన వెంటనే గూడ్స్ రైలు లూప్ లైన్‌లోనే పట్టాలు తప్పింది. మెయిల్ లైన్లో పట్టాలు తప్పి ఉంటే పెను ప్రమాదమే జరిగి ఉండేదని, రాకపోకలకు సైతం తీవ్ర ఇబ్బందులు జరిగి ఉండేవని, డ్రైవర్ అప్రమత్తమై.. లూప్ లైన్‌లోకి మార్చడంతో పెను ప్రమాదం తప్పిందని రైల్వే అధికారులు చెబుతున్నారు. లూప్ లైన్‌లో ఉన్న ఈ గూడ్స్ రైలు స్టేషన్లోనే పట్టాలు తప్పడంతో అధికారులు ▶ 2లో

రాస్తారోకో చేస్తున్న బంధువులు, స్నేహితులు

రిమ్స్ వద్ద ఉద్రిక్తత

3లో

మహిళా ఓటర్లే అధికం

- జిల్లాలో మొత్తం ఓటర్లు 17,99,706 మంది..
- పురుష ఓటర్లు 8,96,859
- మహిళా ఓటర్లు 9,02,749
- ఓటర్ల తుది జాబితా విడుదల చేసిన కలెక్టర్

తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక సంక్షిప్త సవరణ(స్పెషల్ సమ్మరీ రివిజన్) అనంతరం ఓటర్ల తుది జాబితాను కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సోమవారం విడుదల చేశారు. జిల్లాలో మొత్తం 17,99,708 మంది ఓటర్లు ఉండగా ఇందులో పురుష ఓటర్లు 8,96,859, మహిళా ఓటర్లు 9,02,749 మంది ఉన్నారు. పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు 5889 మంది ఉండటం గమనార్హం. థర్డ్ జెండర్ ఓటర్లు 98 మంది ఉన్నారు. సర్వీస్ ఓటర్లు 6815 మంది, 18-19 సంవత్సరాల మధ్య కొత్తగా ఓటు పొందిన వారు 36,996 మంది ఉండటం విశేషం. గిద్దలూరులో అత్యధికంగా 2,37,079 మంది ఓటర్లు, యర్రగొండపాలెంలో అత్యల్పంగా 2,05,300 మంది ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు పరిశీలిస్తే.. యర్రగొండపాలెంలో పురుషులు 1,04,022 మంది, ఉండగా మహిళా ఓటర్లు 1,01,077 మంది, థర్డ్‌జెండర్ ఒకరు ఉన్నారు. దర్శిలో పురుష ఓటర్లు 1,12868 మంది, మహిళా ఓటర్లు 1,10,807 మంది, థర్డ్ జెండర్లు 10 మంది ఉన్నారు. సంతనూతలపాడులో పురుషులు 1,04,408 మంది ఉండగా.. మహిళలు 1,07,944 మంది, థర్డ్‌జెండర్లు ఐదుగురు ఉన్నారు. ఒంగోలులో పురుషులు 1,13,702 మంది, మహిళలు 1,22,549 మంది, థర్డ్ జెండర్లు 41 మంది ఉన్నారు. కొండపిలో పురుషులు 1,16,747 మంది, మహిళలు 119117 మంది, థర్డ్ జెండర్లు ఇద్దరు ఉన్నారు. మార్కాపురంలో పురుషులు 1,06,777 మంది, మహిళలు 1,05,288 మంది, థర్డ్ జెండర్లు ఐదుగురు ఉన్నారు. గిద్దలూరులో పురుషులు 118229 మంది, మహిళలు 1,18,831 మంది, థర్డ్ జెండర్లు 19 మంది ఉన్నారు. కనిగిరిలో పురుష ఓటర్లు 1,19,906 మంది, మహిళా ఓటర్లు 1,17,136 మంది, థర్డ్ జెండర్లు 15 మంది ఉన్నారు.

పారదర్శకంగా ఓటర్ల తుది జాబితా

రాజకీయ పార్టీలు సహకారంలో ఓటర్ల తుది జాబితాను పారదర్శకంగా రూపొందించినట్లు కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ తెలిపారు. స్థానిక కలెక్టర్ సమావేశ మందిరంలో సోమవారం ఓటర్ల తుది జాబితాను విడుదల చేశారు. సంవత్సర కాలంలో కొత్తగా 22,980 మంది కొత్తగా ఓటు హక్కు ను పొందారన్నారు. త్వరలోనే వీరికి గుర్తింపు కార్డులు అంద జేయటం జరుగుతుందన్నారు. ఓటర్ల తుది జాబితాను సమ గ్రంగా రూపొందించటానికి సహకరించిన జిల్లా అధి కారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలకు కలెక్టర్ ధన్యవాదాలు తెలియజేశారు. సమావేశంలో సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు, జిల్లా రెవెన్యూ అధికారి ఆర్.శ్రీలత పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై తీవ్ర నిర్బంధం

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ స్టేషన్లలోనూ బైటాయింపులు వంటి ఆందోళనా కార్యక్రమాలు చేపట్టారు. అంగన్‌వాడీలకు మద్దతుగా ఒంగోలులోని సాగర్ సెంటర్‌లో వామపక్షాలు రాస్తోరోకో చేపట్టాయి. సిపిఎం, సిపిఐ, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీల నేతలు, కార్యకర్తలు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. ప్రభుత్వ తీరును నిరసించారు. అంగన్‌వాడీలపై నిర్బంధాన్ని తీవ్రంగా ఖండించారు.

ఇక జిల్లాలో నోటీసులు తీసుకున్న అంగన్‌వాడీలు విజయవాడకు బయలు దేరుతుండగా పోలీసులు అనేకచోట్ల అడ్డుకున్నారు. వారిని అరెస్టు చేసి స్టేషన్లలో పెట్టారు. జిల్లాలో 22 పోలీసుస్టేషన్ల పరిధిలో అరెస్టులు జరిగాయి. ఆయా స్టేషన్లలోనే అంగన్‌వాడీలు ఉంచారు. రాత్రి విజయవాడ వెళ్లిన అంగన్‌వాడీలను, సిఐటియు నేతలను అరెస్టులు చేశారు. ఏలూరు, మచిలీపట్నం, విజయవాడ, రాజమండ్రి.. ఇలా పలు పోలీస్‌స్టేషన్లకు తరలించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్‌తో పాటు నాయకులు తాండవ రంగారావు, మహేష్ తదితరులను రాజమండ్రి జైలుకు తరలించినట్లు సమాచారం. జిల్లాలో అరెస్టు చేసిన వారిని ఒంగోలు రెండో పోలీస్‌స్టేషన్, మద్దిపాడు, గిద్దలూరు, మార్కాపురం, చీమకుర్తి, దోర్నాల, వైపాలెం, దొనకొండ, త్రిపురాంతకం, ముండ్లమూరు, కనిగిరి, వెలిగండ్ల, కొండపి, తాళ్లూరు, శింగరాయకొండ, టంగుటూరు స్టేషన్లలో ఉంచారు. కొందరిని రాత్రి అదుపులోకి తీసుకోగా మరికొందరిని ఉదయం అదుపులోకి తీసుకొని స్టేషన్లకు తరలించారు. సాయంత్రం వరకూ అక్కడే ఉంచారు.

భావనారాయణ మృతికి సిపిఎం నివాళి

ప్రజాశక్తి-చీరాల

సిపిఎం సానుభూతిపరుడు భావనారాయణ గుండె పోటుతో మృతి చెందటం సిపిఎంకు తీరని లోటు అని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పి కొండయ్య, డివిజన్ కార్యదర్శి ఎం బాబురావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మృత దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎం పార్టీ సీనియర్ సభ్యులు, ఈపురుపాలెం పంచాయతీ సాయి కాలనీ నివాసి భావనారాయణ గుండెపోటుతో మరణించటం బాధాకరమని అన్నారు. ఆయన చేనేత కార్మిక సంఘం చేసిన ఆందోళనల్లో భాగస్వాములు అయ్యారని అన్నారు.

మృతుల కుటుంబాలకు గొట్టిపాటి పరామర్శ

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

మండలంలోని కె రాజుపాలెం గ్రామంలో పంతంగి మైసయ్య మాతృమూర్తి ఇటీవల కాలం చేయగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను సోమవారం అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. అదేవిధంగా తాళ్లూరి విద్యాసాగర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాగభైరు బ్రహ్మయ్య మనవడు ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పోతినేని శ్రీనివాసరావు మాతృమూర్తి పున్నమ్మ నిర్యాణానికి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.

పార్టీ బలోపేతానికి కృషి

ప్రజాశక్తి-పర్చూరు

రాష్ట్రంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నూతనంగా బాధ్యతలు చేపట్టిన జనసేన కేంద్ర ఎన్నికల కమిటీ కన్వీనర్ ఆలా అనిల్ కుమార్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన కూటమి విజయం సాధిస్తుందని చెప్పారు. సోమవారం పర్చూరులోని ఆయన స్వగృహంలో పలువురు పార్టీ నాయకులు ఆయనను కలిసి ఘనంగా సన్మానించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. కారంపూడి పద్మ, కారంపూడి తేజ, తరుణి గోపాలకృష్ణ, తులసి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పట్టాలు తప్పిన 'గూడ్స్'

(మొదటిపేజీ తరువాయి)

అప్రమత్తమై వెంటనే యంత్రాంగంతో పట్టాలు తప్పిన గూడ్స్‌ని వెంటనే మరమ్మతులు చేశారు. లూప్ లైన్లో పట్టాలు తప్పడంతో రైల్వే అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

పాస్‌పోర్ట్ & సర్టిఫికేట్స్ పోయినవి

ప్రకాశం జిల్లా, మద్దిపాడు, నూనె చిరంజీవి తండ్రి ప్రసాదరావు, సంబంధించిన పాస్‌పోర్ట్ నెం. L2230798, D.O.I. 02/03/1989 మరియు SSC ఇంటర్, డిగ్రీ, MCA సర్టిఫికేట్లు మద్దిపాడు నుండి ఒంగోలు వస్తుండగ మార్గమధ్యంలో నా యొక్క పాస్ పోర్టు మరియు సర్టిఫికేట్లు పోయినవి. దొరికినవారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

నూనె చిరంజీవి, మద్దిపాడు
సెల్ : 81431 79429

CHANGE OF NAME

I, **BADUGU MEENAKSHI** alias **REBBA VIJAYA KUMARI (old name as per aadhar)** W/o JOHN PAUL REBBA, resident of D.No: 6-10-73/1, Jaladi vari street, 20th ward, Repalle, Bapatla, AP-522265. I have changed my name as **VIJAYA KUMARI REBBA (New Name),** W/o JOHN PAUL REBBA, Here after known as **VIJAYA KUMARI REBBA (New Name),** W/o JOHN PAUL REBBA.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

బాపట్ల జిల్లా, జె.పంగులూరు మండలం ముప్పవరం గ్రామానికి చెందిన అంబటిపూడి లక్ష్మీనృసింహప్రసాద్ తండ్రి పురుషోత్తం వీరికి చెందిన ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. డాక్యుమెంట్ నెంబర్ 1333/2013. జె.పంగులూరు మండలం, ముప్పవరం గ్రామానికి చెందిన పోతుకుచ్చి శ్రీరామమూర్తి గారి భార్య అమృతలక్ష్మి వగైరాలు ముప్పవరం గ్రామ ఆస్తులను 10/5/2013లో పార్టీషన్ చేసుకొని మార్టూరు సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ చేసుకున్నాము. 17/1/24 ముప్పవరం గ్రామం నుండి మార్టూరునకు ఆటోలో వస్తుండగా డాక్యుమెంట్‌గల బ్యాగ్ పోయినది. కావున బ్యాగ్ దొరికినవారు దిగువతెలిపిన చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
అంబటిపూడి లక్ష్మి నృసింహప్రసాద్
తండ్రి పురుషోత్తం
ముప్పవరం గ్రామము,
జె పంగులూరు (మం)
బాపట్ల జిల్లా
సెల్ : **93242 64265.**

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.పి. 13/2023

శింగారెడ్డి వెంకటరెడ్డి వగైరా .... పిటీషనర్లు
వర్సెస్
కందుకూరి పెద్ద కాశయ్య వగైరా ..... రెస్పాండెంట్లు

టు,
1వ రెస్పాండెంట్ :
కందుకూరి పెద్ద కాశయ్య
తండ్రి: అడివయ్య,
ఎస్.కొత్తపల్లి గ్రామం,
పెద్దారవీడు మండలం, ప్రకాశం జిల్లా.

ఈనెంబరు పిటీషనర్లు నీవు ఈ నెంబరు 2వరెస్పాండెంట్‌కు విక్రయించిన ఐ.పి. షెడ్యూలు దాఖలా ఆస్తి యొక్క రిజిష్టరును రద్దు చేసి నిన్ను ఇన్సాల్వెంట్‌గా నిర్ధారించవలసినదిగా కోరుతూ ఈ పిటీషన్‌ను దాఖలు చేసియున్నారు. ఇందు విషయమై నీ ఆక్షేపణలు వినుటకు 29-01-2024వ తేదీకి వాయిదా వేయడమైనది. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

వాయిదా: 29-01-2024 ఇట్లు
పురాణం సుబ్రహ్మణ్యం,
బిఎస్‌సి, బిఎల్
పిటీషనర్ల తరపు అడ్వకేట్,
మార్కాపురం.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

హెచ్‌ఎంఓపి నెం: 52/2023

బిట్వీన్:
సామసాని రమేష్‌కుమార్ .... వాది
వర్సెస్
సామసాని వరలక్ష్మి అలియాస్ బొమ్మని వరలక్ష్మి .... ప్రతివాది

టు,
సామసాని వరలక్ష్మి అలియాస్ బొమ్మని వరలక్ష్మి,
తండ్రి: బొమ్మని ఓబయ్య, వయసు : 24 సం||,
తాటిచెర్ల గ్రామం, కొమరోలు మండలం,
ప్రకాశం జిల్లా.

పై కేసు నందు వాది అయిన సామసాని రమేష్‌కుమార్ ప్రతివాది నుండి డైవర్స్ కోరుతూ హెచ్‌ఎంఓపి నెం:52/2023 శ్రీయుత సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, మార్కాపురం, ప్రకాశం జిల్లా నందు పిటీషన్ దాఖలు చేసి ఉన్నారు. ప్రతివాదికి నోటీసు అందనందు వలన యిందు విషయమై ప్రతివాదికి ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తేదీ: 05-02-2024న ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై వారి అభ్యంతరములు తెలుపు కొనవచ్చును. లేని యెడల సదరు విషయమై విచారించి తీర్మానం చేయుదురు.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వై.విజయవర్ధన్,
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A No. 806/2022
O.S. No. 120/2018

లక్కిరెడ్డి వెంకట నరశింహారెడ్డి వగైరాలు ..పిటీషనర్‌లు
Vs
లక్కిరెడ్డి వెంకట నరశింహారెడ్డి వగైరాలు ..రెస్పాండెంట్స్

To:
R1: లక్కిరెడ్డి వెంకట నరశింహారెడ్డి, **58 Years, S/o.** రామయ్య @ రామిరెడ్డి, హిందు, వ్యవసాయం. **R2:** లక్కిరెడ్డి రమణా రెడ్డి, **56 Years, S/o.** నరసారెడ్డి, హిందు, వ్యవసాయం. **R3:** ఉప్పలపాటి నరసమ్మ, **54 Years, W/o.** పెద్దిరెడ్డి, హిందు, గృహిణి. **R1 & R2 are R/o.** అంకేపల్లి గ్రామం, మద్రిపూడి మండలం, ప్రకాశం జిల్లా. **R3 is R/o** చింతపాలెం గ్రామం, కనిగిరి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషనర్‌లు పిటిషన్ పరిహారము కోరి మీపై పిటిషన్ దాఖలు చేసియున్నారు. కనుక మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్నచో **తే.06-02-2024** ది ఉదయం గం||10-30 ని||లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేకున్న మీకు పరోక్షముగా తీర్మాణం కాబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 06-02-2024

స్థలం: దరిశి
తేది: 22-01-2024
గువ్వల శ్రీనివాసులరెడ్డి
అడ్వకేట్, దరిశి.
సెల్: **9346917985**

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 83 of 2023

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Saraswathi Nagar, Dargamitta, Nellore City. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Amara Kanaka Maha Lakshmi** and 6 Others ... Opponents.

Notice

To,
Opp-1. **Amara Kanaka Maha Lakshmi,** W/o **Pradeep,** Occ: Business., resident at D.No. 37-14-194, Sai Baba Temple Veedhi, Sai Nidhi Towers, Flat No.503, Santhapeta, Ongole, Prakasam - 523001, Andhra Pradesh.
Opp-2. **Petluri Vamsi Madhav,** S/o **Raghuramarao,** Occ: Business., resident at D.No. 7-5-8, Mangamur Road, Rangarayudu Cheruvu, Ongole-523002, Prakasam District, Andhra Pradesh.
Opp-6. **Kurapati Lakshmi Narayana Rao,** S/o **Venkateswara Rao,** Occ: Business., resident at D.No.29-26-48, Jagadam Vari Street, Suryarao pet-520002, Krishna District.
Opp-7. **Amara Pradeep,** S/o **Venkata Subba Rao,** resident at D.No.37-14-194, Sai Baba Temple Veedhi, Sai Nidhi Towers, Flat No. 503, Santhapeta, Ongole, Prakasam - 523001, Andhra Pradesh.

పై నెంబరున డిస్‌ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024**దికి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్‌ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

క్రెడిటర్ ఐ.పి నెం: 23/2022

బిట్వీన్:
చీకటి అంజిరెడ్డి ...వాది
వర్సెస్
పోతిరెడ్డి మహేశ్వరరెడ్డి మరియు ఇతరులు ...... ప్రతివాదులు

1) పోతిరెడ్డి మహేశ్వరరెడ్డి, తండ్రి: రంగారెడ్డి,
36 సం||, డోర్ నెం: 2-33, పోస్టాఫీసు దగ్గర,
పాపినేనిపల్లి గ్రామం, అర్ధవీడు మండలం,
ప్రకాశం జిల్లా.
2) బొడ్డు సాయినాథ్‌రెడ్డి, తండ్రి: వెంకటరంగారెడ్డి,
23 సం||, డోర్ నెం: 10-5, ద్వారకచెర్ల గ్రామం,
కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా

పైన తెలిపిన వాది ప్రతివాదుల పైన క్రెడిటర్ ఐ.పి. పిటీషన్ శ్రీయుత కోర్టులో దాఖలు చేసియున్నారు. యిందు విషయమై ప్రతివాదులకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల తేదీ: 01-02-2024 ఉదయం 10 గంటలకు స్వయముగా గానీ, వకీలు ద్వారాగానీ పై కోర్టు నందు హాజరై వారి మనవి చేసుకోవలసినది. లేని యెడల సదరు విషయమై ప్రతివాదులకు పరోక్షముగా తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది. ప్రతి వాదులకు ఎన్నిసార్లు వారి అభ్యంతరములు తెలుపు కొనుటకు నోటీసులు పంపిననూ ఏదొక కారణం చేత ప్రతివాదులకు నోటీసులు అందనందున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వై.విజయవర్ధన్
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ. 843/2019
ఇన్
ఓ.ఎస్. 100/2014

సిండికేట్ బ్యాంకు, మార్కాపురం
రిప్రజెంటెడ్ బై ఇట్స్ చీఫ్ మేనేజర్
మార్కాపురం, బ్రాంచి .... పిటీషనర్
వర్సెస్
తాతపూడి జయశ్యామూల్ జయపాల్ అలియాస్
శ్యామూల్ జయపాల్ మరియు ముగ్గురు ఇతరులు
...... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

4వ రెస్పాండెంట్ అడ్రసు
గజ్జర్లపూడి వసంత రాజకుమారి
భర్త: సిఎంఎ ప్రసాద్, వయసు: 54 సం||,
గ్రేడ్-2, హిందీ పండిట్, ఎబిఎం హైస్కూల్,
మార్కాపురం.

4వ రెస్పాండెంట్‌పై నోటీసు

పై నెంబరు గల కేసు పిటీషనర్/ వాది ఫైనల్ డిక్రీ నిమిత్తం మీపై సదరు కోర్టులో పిటీషన్ దాఖలు చేసియున్నారు. అయితే ఈ కేసులో నీకు కోర్టు ద్వారా నోటీసులు పంపిననూ తీసుకొనకుండా కాలాయాపన చేయుచున్నారు. కావున కోర్టు వారు నీకు పేపర్ ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయాలని ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున తేదీ: 25-01-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయముగా లేక ప్లీడరు గారి ద్వారా హాజరై నీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల నీ పరోక్షమున తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 25-01-2024
జెఎస్ఆర్ కృష్ణశాస్త్రి,
పిటీషనర్ తరపు అడ్వకేట్,
మార్కాపురం.

N.S LAW COLLEGE
(Affiliated to Acharya Nagarjuna University, Guntur)
Approved by Bar Council of India, New Delhi
Devarajugattu (Village), Peddaraveedu (Mandal), Prakasam (Dt)- 523 320

Admission Notification 2023- Management Quota

Courses Offered	3 Year LL.B	5 Year LL.B
Total Seats	66	66
Management Quota	12	12
Qualification	45% or above for OC 42% or above for BC 40% or above for SC/ST	45% or above for OC 42% or above for BC 40% or above for SC/ST

LAWCET Qualification is not required for Management Quota
Application forms for admission through Management Quota are available at the college.
The last date for submitting the filled in application is 31.01.2024.
For Further Details, Please Contact:
Principal Mobile: 9491614142
Secretary & Correspondent

N.S LAW COLLEGE
(Affiliated to Acharya Nagarjuna University, Guntur)
Approved by Bar Council of India, New Delhi
Devarajugattu (Village), Peddaraveedu (Mandal), Prakasam (Dt)- 523 320

SPOT Admissions - 2023
A few seats are available in 3 and 5 Years LL.B courses.
Spot admissions on : 30.01.2024 to 31.01.2024
For Admissions contact : 9491614142
Secretary and Correspondent

గుండ్లకమ్మ నుంచి నీటి విడుదలకు అంగీకారం

- సాగర్ నుంచి నీటి విడుదలకు ప్రభుత్వానికి నివేదిక : కలెక్టర్

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

గుండ్లకమ్మ ప్రాజెక్టు పరిధిలో సాగు చేసిన పంటలకు సాగునీరు విడుదల చేసేందుకు అంగీకారం కుదిరింది మంగళవారం నుంచి సాగునీరు విడుదల చేసేందుకు రంగం సిద్ధమైంది. జిల్లా కలెక్టరు క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున, జిల్లాకలెక్టరు దినేష్ కుమార్, ప్రాజెక్టు అధికారులు రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు, రైతులతో గుండ్లకమ్మ ప్రాజెక్టు నుంచి సాగునీరు విడుదలపై సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు జె. జయంతిబాబు మాట్లాడుతూ గుండ్లకమ్మ ప్రాజెక్టు పరిధిలో 10వేల ఎకరాల్లో మిర్చి, మరో 10వేల ఎకరాల్లో పొగాకు తదితర పంటలను రైతులు సాగు చేసినట్లు తెలిపారు. ఈపాటికే ఎకరానికి లక్షలాది రూపాయల మేర పెట్టుబడి పెట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆ పంటలకు నీటితడులు అవసరం ప్రాధాన్యత సంతరించుకుందన్నారు ఈ నేపథ్యంలో పంటలకు కనీసం ఒక్కతడైన నీరు అందిస్తేనే పెట్టిన పెట్టుబడులు రైతుల చేతికి వస్తాయని తెలిపారు. లేకుంటే ఒక్కరూపాయి కూడా తిరిగి రాక రైతులు తీవ్రంగా నష్టపోతారని మంత్రి, కలెక్టరు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన కలెక్టర్ దినేష్ కుమార్ అందరి సమక్షంలో ప్రాజెక్టు అధికారులతో చర్చించారు. వెంటనే గుండ్లకమ్మ ప్రాజెక్టులో ఉన్న నీటిని వ్యవసాయ అవసరాలకు విడుదల చేయాలని సూచించారు.తదుపరి అవసరాలకు సాగర్ నుంచి గుండ్లకమ్మకు నీటిని విడుదలచేయాలని ప్రభుత్వానికి నివేదిక పంపుతామని తెలిపారు. దీంతో గుండ్లకమ్మ నుంచి సాగునీరు విడుదలకు అంగీకారం కుదిరింది. ఈకార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు, కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.కె.బాబు, నాగులుప్పలపాడు మండల రైతుసంఘం కార్యదర్శి మారెళ్ళ వెంకట్రావు, కౌలురైతు సంఘం జిల్లా సహాయ ఃకార్యదర్శి టి.శ్రీకాంత్, వైసిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి నలమలపు కృష్ణారెడ్డి, ఓబుల్ రెడ్డి రైతులు మారెళ్ళ అనిల్, పాలపర్తి యోనా తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌తో మాట్లాడుతున్న నాయకులు

తాంతియాకుమారితో భవాని

'తాంతియా' ను కలిసిన భవాని

ప్రజాశక్తి -కనిగిరి

కనిగిరికి చెందిన కదిరి భవాని ఇటీవల రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టారు. అందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తాంతియా కుమారిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి కలిసి శాలువాతో సత్కరించారు. బొకే అందజేసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రముఖ సినీ హీరో రాజాను కలిశారు. ఈ సందర్భంగా రాజా భవానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా భవాని మాట్లాడుతూ తన సేవలను గుర్తించి మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా పదవి వచ్చే విధంగా కటుషి చేసిన తాంతియా కుమారి , పిసిసి అధ్యక్షురాలు షర్మిల , ఇడబ్ల్యుసి మెంబర్ గిడుగు రుద్రరాజు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి, జిల్లా అధ్యక్షుడు ఈదా సుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఒంగోలు పార్లమెంట్ ఇన్‌ఛార్జి ప్రసాద్, మార్కాపురం ఇన్‌ఛార్జి షేక్ సైదాకు ధన్యవాదాలు తెలిపారు.

రిమ్స్ వద్ద ఉద్రిక్తత

- అఖిల్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి
- మృతుడి బంధువుల ఆందోళన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు రిమ్స్ వద్ద సోమవారం మధ్యాహ్న ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఒంగోలు రూరల్ మండలం యరజర్ల గ్రామానికి చెందిన దళిత యువకుడు మృతిపై సమగ్ర విచారణ జరపాలని బంధులతో కలిసి ఎంఆర్‌పిఎస్ నేతలు రిమ్స్ వద్ద ఆందోళన చేపట్టారు. బాధితుడి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. ఒంగోలు వన్‌టౌన్ సిఐ ఎం.లక్ష్మణ్ ఆధ్వర్యంలో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి అన్ని కోణాలలో సమగ్ర దర్యాప్తు చేసి కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇవ్వటంతో ఆందోళన విరమించారు.

బాధితుల కథనం ప్రకారం.. యరజర్ల గ్రామానికి చెందిన చావల కోటేశ్వరరావు, కుమారి దంపతులకు ముగ్గురు సంతానం. వీరిలో చావల అఖిల్ (21) ఒంగోలులోని ఓ డిగ్రీ కళాశాలలో రెండు సంవత్సరాలు చదివి మధ్యలో ఆపివేశాడు. ప్రస్తుతం ఒంగోలు భాగ్యనగర్‌లోని ఓ అద్దె ఇంట్లో స్నేహితులతో కలిసి ఉంటున్నాడు. ఆదివారం రాత్రి ఇంట్లో ఉరేసుకున్నట్లు స్నేహితులు కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. ప్రేమ వ్యవహారమే ఇందుకు కారణమని తెలుస్తోంది.

రిమ్స్ వద్ద బంధువుల ఆందోళన

తమ కుమారుడు ఉరేసుకొని చనిపోలేదని, ఎవరో హత్య చేసి ఉరి వేసుకున్నట్లు చిత్రించారని రిమ్స్ వద్ద మృతుడి బంధువులు ఆందోళనకు దిగారు. వారికి ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు తొరటి ఆనంద్ మాదిగ మద్దతు తెలియజేశారు. రిమ్స్ గేటు ఎదురుగా రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బంధువులు, తొరటి ఆనంద్ మాదిగ మాట్లాడుతూ అఖిల్ ఆత్మహత్య చేసుకునే పిరికివాడు కాదని, స్నేహితులను విచారిస్తే విషయాలు బయటకు వస్తాయన్నారు. అఖిల్ మృతిపై సమగ్ర దర్యాప్తు చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అఖిల్ ఉరేసుకున్నట్లు సమాచారం తెలియగానే తమ సిబ్బంది వెళ్లి విచారించారని, మృతదేహాన్ని రిమ్స్ తరలించామన్నారు. ఈ కేసులో రూమ్‌లో ఉన్న ముగ్గురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని, పోస్ట్‌మార్టం నివేదిక రాగానే అన్ని విషయాలు తెలియజేస్తామన్నారు.

పంటలు పరిశీలిస్తున్న అధికారులు

పంటలు పరిశీలన

ప్రజాశక్తి- రాచర్ల

మండల పరిధిలోని అనుములపల్లె, సత్యవోలు, రాచర్ల, గుడిమెట్ట రైతు భరోసా కేంద్రాల పరిధిలో 2023-24లో రబీ సీజన్‌లో సాగు చేసిన పంటలను గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి.బాలాజీ నాయక్ సోమవారం పరిశీలించారు. పంట నమోదు సూపర్ చెకింగ్‌లో భాగంగా రికార్డులు పరిశీలించారు. అనంతరం పొలాల్లో సాగు చేసిన పంటలను నిశితంగా పరిశీలించారు. మండలంలో 50 ఎకరాల్లో సాగు చేసిన ఆముదం పంట పరిశీలించి రైతులు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎ.ఓ. షేక్ అబ్దుల్ రఫీక్, గ్రామ వ్యవసాయకులు లలిత, శ్రీలక్ష్మి, నందిని, నబి యూనస్, రైతులు పాల్గొన్నారు.

రహదారి భద్రత... అందరి బాధ్యత

టోల్ ప్లాజా ఆధ్వర్యంలో మాసోత్సవాలు

ప్రజాశక్తి-టంగుటూరు

రహదారి భద్రత అందరి బాధ్యత అని సింహపురి ఎక్స్ ప్రెస్ వే లిమిటెడ్ టోల్ ప్లాజా ప్రాజెక్టు ఇన్‌ఛార్జి శివకుమార్ తెలిపారు. టోల్ ప్లాజా ఆధ్వర్యంలో 35వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ రహదారి భద్రత నియమ నిబంధనల గురించి సిబ్బందికి వివరించారు. విధులలో ఉన్న సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీసు, రవాణా, తదితర శాఖల ప్రధాన అధికారులందరూ టోల్ ప్లాజా కేంద్రంగా తనిఖీలు నిర్వహిస్తుంటారని మీ వంతు బాధ్యతగా వారికి సహకరించాల్సిన ఆవశ్యకత టోల్ ప్లాజా సిబ్బందిపై ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టోల్ ప్లాజా మెయింటినెన్స్ హెడ్ఇ విజయభాస్కర్, ఆపరేషన్ ఎజిఎం సోయబ్ ఖాన్, ఆపరేషన్ మేనేజర్ బి.ఆనంద్ బ్రిజ్ రాజ్ సింగ్, ఇహెచ్ఎస్ నిర్వాహకులు కె చక్రవర్తి, మేనేజర్ చెన్నంశెట్టి సాంబయ్య, పిఆర్ఓ కొత్తపల్లి నరసింహారావు, నాగేశ్వరరావు, వెంకట శివ ప్రసాద్, చక్రవర్తి, టోల్ ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న టోల్ ప్లాజా సిబ్బంది

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-పంగులూరు

బైకు అదుపు తప్పి బోల్తా కొట్టిన ఘటనలో ఓ యువకుడు దుర్మరణ: చెందాడు. ఈ ఘటన పంగులూరు శివారు ప్రాంతంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండల పరిధిలోని కొండ మంజులూరు గ్రామానికి చెందిన చొప్పరపు మోజస్(27) సోమవారం పంగులూరులోని తమ బంధువుల ఇంట్లో జరుగుతున్న ఓ కార్యక్రమానికి హాజరైంది. సాయంత్రం బైకుపై తమ స్వగ్రామానికి బయలు దేరాడు. సాయంత్రం పంగులూరుకు పడమర వైపునున్న వాగు చప్టా దాటిన తర్వాత బైకును అదుపు చేయలేక ముందు బ్రేక్ వేశాడు. దీంతో మోజస్ ఎగిరి రోడ్డుపై పడ్డాడు. దీంతో మోజస్ తలకు బలమైన గాయమైంది. స్థానికులు 108 వాహన సిబ్బందికి సమాచారం అందించారు. వాహనం వచ్చేలోపే మోజస్ మృతిచెందాడు. రేణింగవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ట్యాంకర్ ఢీకొని మహిళ మృతి

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

పాల ట్యాంకర్ ఢీకొన్న ఘటనలో ఓ మహిళ అక్కడిక్కడే మృతిచెందింది. ఈ ఘటన మార్టూరులో సోమవారం చోటుచేసుకుంది. ఎస్ఐ ముసలం శ్రీనివాసరావు కథనం ప్రకారం.. స్థానిక అంబేద్కర్ కాలనీకి చెందిన అట్లూరి కోటిరత్నం(54) యద్దనపూడి వెళ్లేందుకు రోడ్డు దాతుతుంది. అదే సమయంలో సంగం డెయిరీకి చెందిన పాల ట్యాంకర్ ఢీకొంది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-సి.ఎస్.పల్లి

మండల పరిధిలోని చిన్నవరిమడుగు గ్రామ శివారులో కోడి పందేల శిబిరంపై పోలీసులు దాడులు నిర్వహించిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రెండు కోడిపుంజులు, రూ.3,500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ జి.కోటయ్య తెలిపారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం అప్పగింత

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్

గిద్దలూరు పట్టణంలోని రేడియోబావి ప్రాంతానికి బాలీశ్వరయ్య తన ద్విచక్ర వాహనాన్ని ఇంటిముందు పార్కింగ్ చేశాడు. గుర్తుతెలియని వ్యక్తులు ఆ వాహనాన్ని చోరీ చేశారు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఎస్ఐ మహేష్ కేసు నమోదు చేశారు. ద్విచక్ర వాహనం కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ద్విచక్ర వాహనాన్ని గుర్తించి బాధితుడికి బాధితుడికి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తాళాలు వేసే సమయంలో తగు జాగ్రత్తలు వహించాలని

నేడు రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-పొదిలి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం కాటూరి వారిపాలెం గ్రామంలోని రాములు వారి గుడి వద్ద మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. రక్తదాన శిబిరంలో పొదిలి పట్టణంలోని అన్ని వార్డులు, మండలంలోని అన్ని గ్రామాల నుండి తెలుగుదేశం నాయకులు, తెలుగుదేశం కార్యకర్తలు, ప్రజలు పాల్గొని రక్తం దానం చేయాలని ఆయన కోరారు.

నారాయణస్వామి ఆదాయం రూ.1,31,370

ప్రజాశక్తి-సిఎస్.పురం

మండల పరిధిలోని మిట్టపాలెం నారాయణస్వామి ఆదివారం ఆదాయం రూ.1,31,370 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి జి.రమణారెడ్డి తెలిపారు. టికెట్ల అమ్మకం ద్వారా రూ.70, 260, లడ్డూ ప్రసాదం అమ్మకం ద్వారా రూ.22,830, అన్నదానానికి విరాళంగా రూ.38, 280 వచ్చినట్లు రమణారెడ్డి తెలిపారు.

స్పందనకు ఆరు అర్జీలు: ఆర్‌డిఒ

ప్రజాశక్తి-రేపల్లె

స్పందన అర్జీలను సత్వరం పూర్తిచేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారి హేల షారోన్ అదేశించారు. స్థానిక కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో మొత్తం ఆరు అర్జీలు అందాయని తెలిపారు. కొల్లూరు మండలం కిష్కిందపాలెం నుంచి ఇండ్ల స్థలాల పక్కన గల పోరంబోకు ఆక్రమణలు తొలగించాలని కోరుతూ ఒక అర్జీ, అదే మండలం అనంతవరం గ్రామానికి సంబంధించిన భూముల్లో గవర్నమెంట్ ఆక్రమణలు తొలగించాలని కోరుతూ మరొక అర్జీ వచ్చాయన్నారు. భట్టిప్రోలు మండలం పెదలంక గ్రామంలో ఆర్‌అండ్‌బి రోడ్డు పక్కన గల ఆక్రమణలు తొలగించాలని కోరుతూ ఒక అర్జీ, పెద్దలంక గ్రామంలో శ్మశానం మంజూరు చేయాలని కోరుతూ అర్జీలు అందాయని తెలిపారు. రేపల్లె మున్సిపాలిటీలోని తన పొలాన్ని ఆన్‌లైన్ చేయాలని కోరుతూ ఒక అర్జీ, మండలంలోని అరవపల్లి గ్రామంలో తన పొలానికి సంబంధించిన సర్వే రిపోర్ట్ మంజూరు చేయాలని కోరుతూ ఒక అర్జీ అందాయని తెలిపారు.

అగ్ని బాధితులకు సాయమందించిన టిడిపి నాయకులు

అగ్నిప్రమాద బాధితులకు 'అనగాని' సాయం

ప్రజాశక్తి-రేపల్లె

రేపల్లె పట్టణంలోని 13వ వార్డులోని యానాది కాలనీలో ఆదివారం సాయంత్రం జరిగిన అగ్నిప్రమాద బాధిత కుటుంబాలను టీడీపీ నాయకులు పరామర్శించారు. బాధిత కుటుంబాలకు తక్షణ సాయం కింద ఒక్కో కుటుంబానికి పది వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోదరుడు, టీడీపీ నాయకుడు శివప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ సహకారంతో బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. ప్రమాద ఘటన వివరాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు అనగాని సత్య ప్రసాద్ పంపించిన పది వేల రూపాయల ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబాలకు అందించినట్లు చెప్పారు.

పిహెచ్‌డి డిగ్రీ అందుకుంటున్న నవీన్‌కుమార్

నవీన్ కుమార్‌కు పిహెచ్‌డి

ప్రజాశక్తి-వేటపాలెం

సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, చీరాల, సిఎస్ఇ - ఎఐఎంఎల్ విభాగ అధ్యాపకుడు పిఎస్ నవీన్ కుమార్, పిహెచ్‌డి డిగ్రీ పొందినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, చీరాల సిఎస్ఇ - ఎఐఎంఎల్ అధ్యాపకులు పిఎస్ నవీన్ కుమార్ అన్నామలై విశ్వ విద్యాలయం వారు పిహెచ్‌డి డిగ్రీని ప్రధానం చేసినట్లు కళాశాల ప్రధాన అధ్యాపకులు మొయిద వేణుగోపాలరావు తెలిపారు. పిఎస్ నవీన్ కుమార్ ఫేస్ డిటెక్షన్ అండ్ రికగ్నిషన్ యూజింగ్ డీప్ లెర్నింగ్ టెక్నిక్స్ అనే అంశం పరిశోధన గావించి పిహెచ్‌డి డిగ్రీని సాధించినట్లు తెలిపారు. అన్నామలై విశ్వ విద్యాలయం, చిదంబరానికి చెందిన టి శివ ప్రకాశం ఆధ్వర్యంలో ఈ పరిశోధన గావించినట్లు సిఎస్ఇ - ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్ విభాగాధిపతి సి హరికిషన్ తెలిపారు. పిఎస్ నవీన్ కుమార్ పిహెచ్‌డి డిగ్రీ పొందిన సందర్భంగా కళాశాల అధ్యాపక సిబ్బంది, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

అంగన్వాడీలను నిర్బంధించిన పోలీసులు

ఆందోళనకు వెళ్లకుండా అవరోధం ● అక్రమ అరెస్టులకు సిపిఎం, ప్రజా సంఘాల ఖండన

భట్టిప్రోలులో పోలీసు నిర్బంధంలో అంగన్‌వాడీలు

రేపల్లెలో..

ప్రజాశక్తి-బాపట్ల

అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోరుతూ జగన్మోహన్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇల్లు ముట్టడికి చలో విజయవాడకు బయలుదేరిన బాపట్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీలను సోమవారం పలుచోట్ల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విజయవాడ వెళ్లేందుకు కెబి పాలెం బస్సు షెల్టర్ వద్ద బస్సు కోసం వేచి ఉన్న అంగన్వాడీలు ఎనిమిది మందిని బాపట్ల డిఎస్పి టి వెంకటేశులు గుర్తించి వారిని పట్టణ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. అదేవిధంగా మరో 10 మంది అంగన్వాడీ కార్యకర్తలను రూరల్ ఎస్ఐ సింగయ్య రూరల్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. అంగన్వాడీలను ఇళ్లకు పంపాలని సిపిఎం నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, జె సామ్యూల్ పోలీసులను కోరారు. ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకే నిర్ణయం తీసుకుంటామని పట్టణ సిఐ శ్రీనివాసులు తెలిపారు. సమ్మె విరమించి విధులకు హాజరవ్వాలని పట్టణ సిఐ శ్రీనివాసులు అంగన్వాడీలకు సూచించారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న అంగన్వాడీలకు సిపిఎం నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, శామ్యూల్, సిఐటియు నాయకులు కె రవికిరణ్ సంఘీభావం తెలిపారు.

అద్దంకి: అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చలో విజయవాడకు పిలుపిచ్చిన నేపథ్యంలో విజయవాడ వెళుతున్న అంగన్వాడీ కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. సోమవారం అర్ధరాత్రి బాపట్ల జిల్లా సిపిఎం కార్యదర్శి సిహెచ్ గంగయ్యను అద్దంకి పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని స్థానిక స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు మున్సిపల్ కార్మికులు స్వచ్ఛందంగా స్టేషన్‌కు తరలివచ్చి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేదని విమర్శించారు. ఇప్పటికే రాష్ట్రమంతా అంగన్వాడీ కార్యకర్తలు చావు రేవో తేల్చుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రభుత్వం చేసే బెదిరింపులకు కార్యకర్తలు లొంగిపోవటానికి అవకాశం లేదన్నారు. అర్ధరాత్రి సిపిఐ, సిపిఎం కార్యకర్తలను నాయకులను అడ్డగోలుగా పోలీసులు అరెస్టు చేసి తరలించడం ఏమిటని ప్రశ్నించారు. సిపిఐ నాయకులు కేఎల్‌డి ప్రసాద్‌ను, ఇతర నాయకులను అంగన్వాడీ కార్యకర్తలు తరలించడం ఏమిటని ప్రశ్నించారు. నాయకులకు వయసు పైబడడంతో వారికి అనేక ఇబ్బందులు ఉంటాయి కదా అని వారు ప్రశ్నించారు. సమస్య పరిష్కారమయ్యే వరకు స్థానిక స్టేషన్లోనే నిరసన తెలియజేస్తామని తెలిపారు. పంగులూరు సిపిఎం నాయకులు వినోద్ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కళావతి, శారద, ప్రమీల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపల్లె: విజయవాడలో జరగనున్న ధర్నాలో పాల్గొనేందుకు వెళుతున్న అంగన్వాడీ కార్యకర్తలను బస్టాండు, రైల్వేస్టేషన్లో అరెస్టులు అప్రజాస్వామికం అని అంగన్వాడీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టు చేసిన అంగనవాడీలు 20 మందిని రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ.. అంగన్వాడీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీని అధికారం చేపట్టాక అమలు చేయమని అడుగుతుంటే అరెస్టులు చేయటం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ 42 రోజులుగా నిరవధిక సమ్మె, నిరహార దీక్షలు చేస్తున్న అంగన్‌వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని అన్నారు. కొంతమంది వర్కర్లను, హెల్పర్లను అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌లో ఉంచడం దుర్మార్గమని అన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా విజయవాడ వెళ్లిన వందలాదిమందిని అర్ధరాత్రి అరెస్టులు చేసి విజయవాడ, మచిలీపట్నం, ఏలూరు పట్టణాలకు తరలించడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం నిరంకుశ విధానాలను విడనాడి సమస్యలను పరిష్కరించాలని లేకుంటే రానున్న రోజుల్లో అంగన్వాడీల ఆగ్రహానికి గురికావల్సివస్తోందని హెచ్చరించారు.

రేపల్లె: ఒక లక్షా ఐదు వేల మంది అంగన్వాడీ మహిళ శ్రామికుల జీతభత్యాలు, పనిభారాలు తదితర సమస్యలపై గత 42రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు తమ డిమాండ్లకు మద్దతుగా ప్రజల నుంచి సేకరించిన కోటి సంతకాలను జగనన్నకు సమర్పించడానికి విజయవాడ వస్తుండగా వారిపై వారిపై పోలీసులు పాశవికంగా దాడి చేయించడం దుర్మార్గమని సిపిఎం నాయకులు కెవి లక్ష్మణరావు, కె రమేష్, డి బాబురావు అన్నారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడానికి బదులు రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం అత్యంత నిరంకుశమైనదని అన్నారు. బాధిత అంగన్వాడీలకు సంఘీభావంగా బుధవారం రాష్ట్ర బంద్ జయప్రదం చేద్దామని అన్నారు.

ముండ్లమూరు: సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రంలో అంగన్వాడీలు గత 41 రోజులుగా చేపట్టిన సమ్మె దీక్షను ప్రభుత్వం భగ్నం చేసి అక్రమంగా అరెస్టు చేసినందుకు నిరసనగా మండల కేంద్రమైన ముండ్లమూరులో సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. దీనితో పోలీసులు రంగ ప్రవేశం చేసి సిపిఎం నాయకులు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎల్లంపల్లి ఆంజనేయులు, పంట ఏడుకొండలు, గాలి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మార్టూరు రూరల్: చలో విజయవాడకు తరలి వెళుతున్న అంగన్‌వాడీలను ఎక్కడికక్కడ పోలీసులు అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. ఎలాగైనా తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయానికి చేరుకోవాలని పోలీసుల వ్యూహాలను ముందుగానే పసిగట్టిన కొంతమంది అంగన్వాడీలు బృందాలుగా కాకుండా విడివిడిగా విజయవాడకు తరలివెళ్లారు. మార్టూరు సెక్టార్‌కు చెందిన 30 మంది అంగన్వాడీలను రాజుపాలెం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద అదుపులోకి తీసుకున్న పోలీసులు వారిని మార్టూరు పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. వేకువజామున మరి కొంతమంది అంగన్వాడీలతో తరలివెళ్లిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావుతో పాటు యద్దనపూడి, బల్లికురవ, మార్టూరుకు చెందిన మరో 60 మంది అంగన్వాడీలను పోలీసులు అదుపులోకి తీసుకొని విజయవాడ సమీపంలోని పెనమలూరు పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు.

బాపట్ల: అంగన్వాడీలను విధుల నుంచి తొలగించేందుకు బాపట్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారులు రంగం సిద్ధం చేశారు. ప్రాజెక్టు పరిధిలో సోమవారం వరకు విధుల్లోకి హాజరు కాని అంగన్వాడీలను బాధ్యతల నుంచి తొలగించేందుకు నోటీసులు సిద్ధం చేశామని బాపట్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి బి శైలజ సోమవారం సాయంత్రం తెలిపారు. మొన్నటి వరకు సమ్మెలో ఉన్న వారిలో 104 మంది అంగన్వాడీ కార్యకర్తలు, 99 మంది ఆయాలు ఇప్పటివరకు విధుల్లోకి చేరినట్లు తెలిపారు. విధులకు హాజరు కాని మరో 295 మందిని విధుల నుంచి తొలగించాల్సిందిగా ప్రభుత్వం నుండి ఉత్తర్వులు అందాయని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు వారికి నోటీసులు అందజేస్తున్నట్లు సిడిపిఓ శైలజ తెలిపారు.

చీరాల: అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా విజయవాడ ధర్నాలో పాల్గొనేందుకు వెళుతున్న అంగన్వాడీ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని సిఐటియు నాయకులు అన్నారు. సోమవారం విజయవాడలో ధర్నాలో పాల్గొనేందుకు వెళుతున్న అంగన్వాడీలను బస్టాండ్, రైల్వేస్టేషన్‌లలో ముందస్తుగా ఒకటో పట్టణ పోలీసులు అరెస్టుచేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎన్ బాబురావు, ఎం వసంతరావు మాట్లాడుతూ అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరని, ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. పోలీసులు అరెస్టు అయినా వారిలో జె జ్యోతి, వి కృష్ణకుమారి, వి ప్రియాంక, కె జయలక్ష్మి, కె భారతి, కె మాధవి, సిహెచ్ గంగా భవాని, ఎన్ గాయత్రి, ఎస్‌కె పర్వీన్‌లు ఉన్నారు.

మేదరమెట్ల: విజయవాడలో సోమవారం జరుగుతున్న అంగన్వాడీల నిరసన కార్యక్రమానికి అంగన్వాడీ కార్యకర్తలను, ఆయాలను వెళ్లనివ్వకుండా ముందస్తుగానే పోలీసులు అరెస్టు చేసి మేదరమెట్ల, కొరిశపాడు స్టేషన్లలో ఉంచారు. మండల పరిధిలో ఉన్న కార్యకర్తలను కొరిశపాడు పోలీస్ స్టేషన్ వారు, మేదరమెట్ల బొడ్డువారిపాలెం పరిధిలో ఉన్న కార్యకర్తలను మేదరమెట్ల పోలీస్ స్టేషన్ వారు అరెస్టు చేశారు.

భట్టిప్రోలు: గత 42 రోజులుగా అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోగా విజయవాడలో సిఐటియు నాయకులు, అంగన్వాడీలను ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసినందుకు నిరసనగా సోమవారం చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ విజయవాడ ధర్నాకు అంగన్వాడీలను వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఓలేరు, గొరిగిపూడి పెదపులివర్రు, భట్టిప్రోలు, వెల్లటూరు గ్రామాలకు చెందిన పలువురు అంగన్వాడీ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించలేని ప్రభుత్వం పోలీసులతో అక్రమంగా నిర్బంధించడమే కాక వారిని తొలగించేందుకు రంగం సిద్ధం చేయటం విచారకరమని అంగన్‌వాడీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ నాయకులు బాలాజీ, చేనేత కార్మిక సంఘం నాయకులు లక్ష్మీ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు, పలువురు అంగన్వాడీ కార్యకర్తలు ఉన్నారు.

చెరుకుపల్లి: బెదిరింపులకు పాల్పడుతూ, పోలీసుల దౌర్జన్యంతో తమపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని అంగన్వాడీ కార్యకర్తలు అన్నారు. సోమవారం చలో విజయవాడ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రయత్నిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలను చెరుకుపల్లి పోలీస్ స్టేషన్లో ఉంచారు. ముందస్తు సూచనల మేరకు అదుపులోకి తీసుకున్న కార్యకర్తలు అందరిని పోలీస్ స్టేషన్లో ఉంచి విడుదల చేయలేదు. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఎస్మా ప్రయోగించి విధులలో నుంచి తొలగించాలని చూడడం సామాన్య అంగన్వాడీ కార్యకర్తల హక్కులకు భంగం కలిగిస్తుందని వారు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి నినాదాలు చేశారు.

ముండ్లమూరులో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

పోలీసుల నిర్బంధంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

అరెస్టులు.. నిర్బంధాలు..నిరసనలు

- చలో విజయవాడ వెళ్లకుండా అంగన్‌వాడీలు, ప్రజాసంఘాల నాయకుల అరెస్టు

ప్రజాశక్తి-శింగరాయకొండ

అంగన్‌వాడీలు విజయవాడ వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. సిఐ దాచేపల్లి రంగనాథ్ , శ్రీరామ్ తెల్లవారుజాము నుంచే రైల్వే స్టేషన్‌లో తిష్ట వేశారు. మూడున్నర గంటలకు వచ్చి ప్యాసింజర్ బకోరా, ఇంటర్ సిటీ ప్యాసింజర్ రైలులో జల్లెడ పట్టారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుంచి అంగన్‌వాడీలు విజయవాడ వెళ్లేందుకు భారీగా తరలివచ్చారు.కొందరు విజయవాడ వెళ్లగా మరికొందరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం సమయంలో వారిని వదిలిపెట్టారు.

కనిగిరి: అంగన్‌వాడీలు చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. అంగన్‌వాడీలు, యూనియన్ నాయకులను ఎక్కడిక్కడే గృహనిర్బంధం చేశారు. సిఐటియు నాయకుడు పిసి.కేశవరావును అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టులను ఖండిస్తూ ఐద్వా, డివైఎఫ్ఐ, సిఐటియు, ప్రజా సంఘాల నాయకులు నిరసన ర్యాలీ చేపట్టారు. పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిసి కేశవరావు అరెస్టు సరి కాదని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టులు, నోటీసులకు భయపడేది లేదంటూ అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పిసి. కేశవరావు మాట్లాడుతూ నిర్బంధాలు అరెస్టులతో పోరాటాలను ఆపలేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు యు.పిచ్చయ్య, ఏడుకొండలు, డివైఎఫ్ఐ నాయకుడు నరేంద్ర, ఐద్వా నాయకులు ఎస్‌కె.బషీరా, ప్రసన్న, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు సీత, రాధ పాల్గొన్నారు.

మద్దిపాడు పోలీసు స్టేషన్‌లో ఉన్న అంగన్‌వాడీలు

పామూరు : అక్రమ అరెస్టులకు భయపడేది లేదని సిఐటియు నాయకులు, అంగన్‌వాడీ యూనిన్ నాయకులు రాజ్యలక్ష్మి తెలిపారు. అరెస్టులను ఖండిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహాదేవయ్య, ఐద్వా నాయకులు ఖాదర్ ఉన్నిషా, రంమీజా ,అంజలి తదితరులు పాల్గొన్నారు.

కంభం రూరల్ : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. అంగన్‌వాడీల సమ్మెకు టిడిపి నాయకులు మద్దతు తెలిపారు. మద్దతు తెలిపిన వారిలో టిడిపి నాయకులు తోట శ్రీనివాసులు, కేతన్ శ్రీనివాసులు, సయ్యద్ అనీష్ అహ్మద్,షేక్ దాదా, సిరివెళ్ల రవికుమార్, ఖాదర్, సిఐటియు నాయకులు దానం,షేక్ అన్వర్, అంగన్‌వాడీలు పాల్గొన్నారు. **అనంతరం** విజయవాడలో చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షలకు మద్దతుగా కంభం మండలం నుంచి 25 మంది అంగన్‌వాడీలు తరలి వెళ్లారు.

మద్దిపాడు : చలో విజయవాడ కార్యక్రమానికి బయలు దేరిన అంగన్‌వాడీలను పోలీసులు ఎక్కడకక్కడే అరెస్టు చేశారు. చీమకుర్తి రామతీర్థం చెందిన అంగన్‌వాడీలను గ్రోత్ సెంటర్ వద్ద పోలీసులు అదుపులోకి

శింగరాయకొండ పోలీసుల అదుపులో ఉన్న అంగన్‌వాడీలు

తీసుకొని మద్దిపాడు స్టేషన్‌కు తరలించారు. అంగన్‌వాడీల అరెస్టును ఖండిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వారు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉబ్బా వెంకటేశ్వర్లు, ఉబ్బా ఆదిలక్ష్మి, కనపర్తి సుబ్బారావు,షేక్ ఖాసిం, వెంకట రామిరెడ్డి, సుద్దపల్లి ఆంజనేయులు పాల్గొన్నారు.

టంగుటూరు పోలీసు స్టేషన్‌లో ఉన్న నాయకులు

సిఎస్ పురంరూరల్ : చలో విజయవాడకు వెళ్లకుండా అంగన్‌వాడీలు, సిఐటియు నాయకులకు పోలీసులు నోటీసులు అందజేశారు. సిఐటియు నాయకుడు సన్నపురెడ్డి తిరుపతిరెడ్డి, అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు రఫియా, కేతన బోయిన పెద్దక్క, సంగసాని నారాయణమ్మ, అనురాధను గృహ నిర్బంధించారు.

పామూరు : అక్రమ అరెస్టులకు భయపడేది లేదని సిఐటియు నాయకులు, అంగన్‌వాడీ యూనిన్ నాయకులు రాజ్యలక్ష్మి తెలిపారు. అరెస్టులను ఖండిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహాదేవయ్య, ఐద్వా నాయకులు ఖాదర్ ఉన్నిషా, రంమీజా ,అంజలి తదితరులు పాల్గొన్నారు.

దర్శి : అంగన్‌వాడీలు, సిఐటియు నాయకుల అరెస్టును ఖండిస్తూ అంగన్‌వాడీలు, సిఐటియు నాయకులు రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం. రమేష్, సిఐటియు నియోజకవర్గ డివిజన్ కార్యదర్శి తాండవ రంగారావు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

టంగుటూరు : ఎన్నికలకు ముందు అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి మాట తప్పి.. మడమ తిప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని సిఐటియు నాయకులు టంగుటూరి

నాగులుప్పలపాడు పోలీసు స్టేషన్‌లో ఉన్న శ్రీకాంత్

రాము, వేశపోగు మోజెస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడకు బయలుదేరిన సిఐటియు నాయకులు, అంగన్‌వాడీలను పోలీసులు ఎక్కడకక్కడే నిర్బంధించారు. అంగన్‌వాడీల ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న సిఐటియు నాయకులు టంగుటూరి రాము, వేశపోగు మోజెస్‌ను ఉదయం 6 గంటలకే పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రజాస్వామ్య దేశంలో కనీసం నిరసన తెలిపే హక్కును కూడా రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తుందని ప్రభుత్వ తీరును వారు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు శేషమ్మ, సుభాషిణి, క్రాంతి, హేమలత, జ్యోతి, విజయ, పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్ : సిఐటియు నాయకులు టి.అవులయ్య ,బి, నరసింహులును పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌లో నిర్బంధించారు. సమ్మె విరమించాలని పోలీసులు చెప్పడంతో అంగన్‌వాడీలు స్టేషన్ వద్దకు చేరుకొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.థామస్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు స్వర్ణ ,మున్నా, లక్ష్మీదేవి, సుజాత పాల్గొన్నారు

నాగులుప్పలపాడు: చలో విజయవాడకు వెళ్లకుండా సిపిఎం మండల కార్యదర్శి టి.శ్రీకాంత్‌ను పోలీసులు అరెస్టు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ అక్రమ అరెస్టు దారుణమణమని ఆయన విమర్శించారు.

యర్రగొండపాలెం : అంగన్‌వాడీలు విజయవాడకు బయలు దేరడంతో పోలీసులు వారిని అడ్డుకొని స్టేషన్‌కు తరలించారు. అంగన్‌వాడీలు అక్కడే బైఠాయించారు.

పెద్దదోర్నాల : చలో విజయవాడకు నేపథ్యంలో సిపిఎం మండల కార్యదర్శి దుగ్గెంపూడి తిరుపతిరెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విజయవాడ వెళ్లకుండ నిర్బంధించారు.

చీమకుర్తి : అంగన్‌వాడీలు, ప్రజా సంఘాల నాయకుల అక్రమ అరెస్టును ఖండిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్‌నగర్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుండా నిర్బంధాలను కొనసాగిస్తున్న ప్రభుత్వ విధానాలను ఖండించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి కె. చినపురెడ్డి, మున్సిపల్

పామూరులో నిరసన తెలుపుతున్న నాయకులు

వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇట్టా నాగయ్య, కెవిపిఎస్ మండల కార్యదర్శి టి.రామారావు, యూనియన్ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: అంగన్‌వాడీలు, ప్రజా సంఘాల నాయకుల అరెస్టును ఖండిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ అండ్ హెల్పర్స్ యూనియన్ వెలిగండ్ల ప్రాజెక్టు నాయకురాలు ముక్కు మహాలక్ష్మమ్మ, జిల్లా సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య, వెంకటశ్రీలక్ష్మి, వరలక్ష్మి, నాగేశ్వరమ్మ, రాయల రమాదేవి, సునీత, బాలగురువమ్మ, ఆదిలక్ష్మమ్మ, మరియమ్మ, సువార్త, ఎస్తేరమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొండపి : చలో విజయవాడ నేపథ్యంలో పోలీసులు వ్యవసాయకార్మిక సంఘం జిల్లా నాయకుడు కెజి.మస్తాన్ అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. మస్తాన్ మాట్లాడుతూ చలో విజయవాడకు వెళ్లకుండా అర్ధరాత్రి సమయంలో పోలీసులు అంగన్‌వాడీలు, ప్రజా సంఘాల నాయకులను అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. నామ మాత్రపు వేతనాలతో సేవలందిస్తున్న అంగన్‌వాడీలతో చర్చలు నిర్వహించకుండా వారి విధులు నుంచి ఆదేశాలు జారీ చేయడమ అన్యాయమని తెలిపారు.

వెలిగండ్లలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

చీమకుర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

కనిగిరిలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

ఎస్‌పికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దద్దాల నారాయణ

ఎస్‌పిని కలిసిన 'దద్దాల'

ప్రజాశక్తి -కనిగిరి

వైసిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ దద్దాల నారాయణ జిల్లా ఎస్‌పి మల్లికగర్గ్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బొకే అందజేశారు. అనంతరం కనిగిరి ప్రాంతంలో నెలకొన్న పరిస్థితుల గురించి ఎస్‌పి వివరించారు. అర్హులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల జడ్‌పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, వైసిపి నాయకులు మూలే గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. దద్దాల నారాయణ యాదవ్‌ను చీమకుర్తి ఎస్ఐ రామిరెడ్డి, ఒంగోలు ఎస్ఐ శివన్నారాయణ రెడ్డి, నియోజకవర్గంలోని ఆరు మండలాల వైసిపి నాయకులు కలిసి పూల బొకేలు అందజేసి అభినందనలు తెలిపారు.

కులగణన సర్వే పరిశీలన

ప్రజాశక్తి - కనిగిరి

అన్ని వర్గాల ప్రజలకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న వైఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కులగణన సర్వేకి శ్రీకారం చుట్టినట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు.కనిగిరి పట్టణంలో నిర్వహిస్తున్న కులగణన సర్వేను సోమవారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ సిఎం జగన్ మోహన్ రెడ్డి సామాజిక సాధికారతకు పెద్దపీట వేసి చారిత్రాత్మకంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 100 సంవత్సరాల తర్వాత కులగణన నిర్వహిస్తుండడంతో అన్ని వర్గాల ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. సర్వేలో సేకరించే వివరాలను గోప్యతతో పాటు భద్రంగా ఉంచుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ సునీల్ కుమార్, వార్డు వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నరసమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉగ్ర

నరసమ్మకు డాక్టర్ ఉగ్ర నివాళి

ప్రజాశక్తి-పిసిపల్లి

మండల పరిధిలోని వెంగళాయపల్లి ఉపసర్పంచి కరణం వేమయ్య, పెదఇర్లపాడులోని బోధిస్కూల్ అధినేత కరణం గంగయ్య తల్లి కరణం నరసమ్మ దశ దినకర్మ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని నరసమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మిట్టపల్లెకు చెందిన కరణం చిన్నతిరుపతయ్య, వెంకటేశ్వర్లు, వెంకటరామయ్య తండ్రి వెంకయ్య దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులర్పించిన వారిలో టిడిపి నాయకులు కరణం తిరుపతిరావు, వేమూరి రామయ్య, పామూరు మాజీ ఎంపిపి దశరథ రామయ్య, జెవివి సీనియర్ నాయకులు వి.మాలకొండారెడ్డి,విశ్రాంత ఉపాధ్యాయులు చల్లా చెన్నయ్య, గోగడ రత్నయ్య, పాలూరి రమణారెడ్డి, టిడిపి యూత్ నాయకులు, తెలుగు యువత ఏనుగంటి నాగేంద్రబాబు, ఐటిడిపి నాయకులు మూలే సత్యారెడ్డి ఉన్నారు.

లెనిన్ స్ఫూర్తితో నిర్బంధాలను ఎదుర్కోవాలి

కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె.మాబు

ప్రజాశక్తి-చీమకుర్తి

సోషలిస్టు రాజ్య వ్యవస్థాపకుడు లెనిన్ స్ఫూర్తితో నిర్బంధాలను ఎదుర్కొని పోరాడాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె.మాబు పేర్కొన్నారు. స్థానిక దాచూరిరామిరెడ్డి భవనంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో లెనిన్ శతవర్ధంతి సభ నిర్వహించారు. సభకు సిఐటియు నాయకులు పూసపాటి వెంకటరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాబు మాట్లాడుతూ లెనిన్ పోరాడి సాధించిన సోషలిస్టు రాజ్యం ప్రభావంతో వచ్చిన 8గంటల పనిదినాన్ని ,కార్మికుల హక్కులను నేటి మన పాలకులు కాలరాస్తున్నారన్నారు. నేటి పాలకులు కనీస అవసరాలను వ్యాపారమయం చేసి అంబానీ,ఆదాని లాంటి కార్పొరేట్లకు దోచి పెడుతున్నారన్నారు. లెనిన్ పోరాడి సాధించిన వ్యవస్థ రావాలంటే కార్మికులు,రైతులు,వృత్తిదారులు,ఉద్యోగుల మధ్య ఐక్యత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి, జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు, మండల కార్యదర్శి తాళ్ళూరి శ్రీను, రైతు సంఘం మండల కార్యదర్శి కె.చిన్నపురెడ్డి, కెవిపిఎస్ మండల కార్యదర్శి టి.రామారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌కె. మాబు

టిడిపిలో చేరిన వారిలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి -కనిగిరి

మండల పరిధిలోని రాగిమానిపల్లికి చెందిన 25 కుటుంబాల వారు సోమవారం టిడిపిలో చేశారు. టిడిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి వారికి కండవాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా పిసిపల్లి మండలం బట్టుపల్లి సర్పంచి డబ్బుకొట్టు రవీంద్ర, సచివాలయ కన్వీనర్ డబ్బుకొట్టు వెంకట్రావు, మాజీ సర్పంచి ఊసా మాల్యాద్రి, వెంకట రత్తయ్యతో 50 కుటుంబాల వారు టిడిపిలో చేరారు. డాక్టర్ ఉగ్ర వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా కనిగిరి మండలం లింగారెడ్డిపల్లికి చెందిన 20 కుటుంబాల వారు టిడిపిలో చేరారు. మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్దాళికి పురస్కారం

ప్రజాశక్తి-చీమకుర్తి

అభయ సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు మద్దాళి మాధవరావు డాక్టర్ వైఎస్. రాజశేఖరరెడ్డి జీవన సాఫల్య పురస్కారం, సినీనటుడు రెబల్‌స్టార్ కృష్ణంరాజు జాతీయ స్ఫూర్తి సేవా పురస్కారం అందుకున్నారు. ఒంగోలులోని శర్మ కాలేజి ప్రాంగణంలో లిటిల్ చాంప్స్ అకాడమీ,టిఎన్ఆర్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాధవరావు పురస్కారాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బుచ్చేశ్వరరావు, డాక్టర్ కొలకలూరి రవిబాబు, మెప్మా పీడీ తేళ్ళ రవికుమార్, భరద్వాజ, కె.రవిబాబు, ఎంఎన్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు సుబ్బారావు, సామాజిక వేత్త మారెళ్ళ సుబ్బారావు, దోస్తీ ఫౌండేషన్ ప్రతినిధి మహబూబ్ బాషా, మండవ సునీత, డాక్టర్ శ్రీనివాసరావు, నజీర్ అహమ్మద్ పాల్గొన్నారు.

ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి -కనిగిరి

ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విప్లవానికి సిఎం జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ గఫార్ అన్నారు. కనిగిరి నాలుగవ వార్డు మండల పరిషత్ ప్రాథమికోన్నత ఉర్దూ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ట్యాబ్‌లు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చేందుకు సిఎం ఉచితంగా ట్యాబులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు సుబ్బారావు, నారాయణరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైమన్, గోపాలకష్ణ, మహలక్ష్మి సనావుల్లా , వైసిపి నాయకులు దాసరి మురళి, షఫీ ఆజాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

'కొండపి'లో 2,35,866 మంది ఓటర్లు

ప్రజాశక్తి-కొండపి

కొండపి నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలలోని 2,35,866 మంది ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నారదముని తెలిపారు. తహశీల్దారు కార్యాలయంలో నియోజక పరిధిలోని అధికారులు,ర రాజకీయ నాయకులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకులు కొందరికి రెండు చోట్ల ఓట్లు ఉన్నాయని పరిశీలించాలని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా టిడిపి నాయకులు కూడా డూప్లికేట్ ఓట్ల పరిశీలించాలని అర్జీలు ఇచ్చినట్లు తెలిపారు. ఆ ఫిర్యాదులను పరిశీలించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే స్వామి నియోజకవర్గంలో కొందరు 670 జీరో డోర్ నెంబర్ కలిగి ఉన్నారని చెప్పడంతో వాటికి కూడా పరిశీలించినట్లు తెలిపారు. ప్రజలందరూ ఓటరు జాబితాను పరిశీలించుకోవచ్చునని తెలిపారు.

రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి-దర్శి

రాజ్యాంగం పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని తాళ్లూరు మండల విద్యాశాఖాధికారి సుబ్బయ్య అన్నారు. సోమవారం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ వేడుకలు సందర్భంగా రాజ్యాంగ ప్రవేశిక ముఖ్యాంశాలలో భాగంగా మండలంలోని లక్కవరం గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నందు ఫోటోఎగ్జిబిషన్ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఎంఇఒ సుబ్బయ్య పాల్గొని మాట్లాడుతూ భారతరాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు, బాధ్యతలు గురించి విద్యార్థులు తెలుసుకుని ఉన్నత శిఖరాలకు వెదగాలన్నారు. ఈ కార్యక్రమానికి దార్ల కోటేశ్వరరావు అధ్యక్షత వహించగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భవిత కేంద్రం సందర్శన

కనిగిరి : కనిగిరి పట్టణంలోని నాలుగో వార్డు ఉర్దూ స్కూల్లో నున్న భవిత కేంద్రాన్ని మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంఇఒ సుబ్బారావు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అందిస్తున్న ఫిజియోథెరిపి వైద్యసేవలను పరిశీలించారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు షఫీ ఆజాద్. దాసరి మురళి, ఉపాధ్యాయులు సైమన్ , గోపాలకష్ణ ,ఫిజియోథెరపిస్టు పుల్లయ్య, భవిత కేంద్రం ఆయా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీసీ ద్రోహి జగన్‌మోహన్‌రెడ్డి

దర్శి : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బీసీ ద్రోహి అని దర్శి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మోడీ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో జయహో బీసీ మండల సభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పెట్టిన పథకాలను జగన్మోహన్‌రెడ్డి రద్దు చేశారని తెలిపారు. వైసిపి పాలనలో బీసీలకు రక్షణ కరువైందన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు మారెళ్ల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వి. నారాయణ, వైస్ ఛైర్మన్ తలారి కోటయ్య, తెలుగుయువత ఉపాధ్యక్షుడు సుబ్బారావు, టిడిపి మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వల్లెపు నారాయణ, జనసేన నాయకుడు ముప్పాళ్ల పాపారావు పాల్గొన్నారు.

ఓటర్ల తుది జాబితా విడుదల

యర్రగొండపాలెం : యర్రగొండపాలెం నియోజకవర్గ ఓటర్ల తుది జాబితాను నియోజకవర్గ ఎన్నికల అధికారి జి. సువర్ణమ్మ సోమవారం విడుదల చేశారు. అనంతరం ఆమె వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యర్రగొండపాలెంలో 24,433 మంది పురుషులు, 23,658 మంది స్త్రీలు కలిపి మొత్తం 48,091 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. పుల్లలచెరువు మండలంలో 21,458 మంది పురుషులు, 20,292 మంది స్త్రీలు కలిపి మొత్తం 41,750, త్రిపురాంతకం మండలంలో 24,391 మంది పురుషులు, 24,055 మంది స్త్రీలు, ఇతరులు ఒకరు కలిపి మొత్తం 48,447, పెద్దదోర్నాల మండలంలో 16,862 మంది పురుషులు, 16,611 మంది స్త్రీలు కలిపి మొత్తం 33,473, పెద్దారవీడు మండలంలో 17,078 మంది పురుషులు, 16,461 మంది స్త్రీలు కలిపి మొత్తం 33,539 ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.ఐదు మండలాల్లో కలిపి పురుషులు 1,04,222, స్త్రీలు 1,01,077, ఇతరులు ఒకరు కలిపి మొత్తం 2,05,300 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.

సిహెచ్‌ఒ వెంకటేశులుకు సన్మానం

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేసిన సిహెచ్‌ఒ డిఎస్.వెంకటేశులు సహకారం మరువలేనిదని పిహెచ్‌సి సిబ్బంది పేర్కొన్నారు. టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్‌ఒగా పని చేసి చిత్తూరు జిల్లాకు బదిలీపై వెళ్లిన డిఎస్.వెంకటేశులు సన్మాన సభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ డిఎంఅండ్ హెచ్‌ఒ కె.మాధవీలత సిహెచ్‌ఒ వెంకటేశులు సేవలను కొనియాడారు. సిహెచ్‌ఒ వెంకటేశులు మాట్లాడుతూ తనకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిన డిప్యూటీ డిఎంహెచ్‌ఒ మాధవీలత, స్థానిక పిహెచ్‌సి సిబ్బందికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ జి.బాలాజీ, అశోక్, సిహెచ్‌ఒ మాతయ్య, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటేశులును సన్మానిస్తున్న సిబ్బంది

కొండయ్య దాసుకు నివాళి

హనుమంతునిపాడు : మండల పరిధిలోని కోటతిప్పల గ్రామానికి చెందిన సుద్దికట్టు కొండయ్య దాసు (80) అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. ఆయన మతదేహాన్ని టిడిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో టిడిపి మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతి రెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి గాయం తిరుపతిరెడ్డి, వెంకటసుబ్బయ్య, రమేష్ రెడ్డి, మురహరి నరసయ్య, రాజారెడ్డి, కోటపాటి శేషయ్య ఉన్నారు.

నిధులు రికవరీ చేయాలని కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు గ్రామ పంచాయతీలో గోల్‌మాల్ అయిన నిధులను రికవరీ చేయాలని కోరుతూ ఒంగోలులో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ దినేష్ కుమార్‌కు వార్డు మెంబర్లు, గ్రామస్తులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వార్డు మెంబర్లు, గ్రామస్తులు మాట్లాడుతూ ఇన్‌ఛార్జి కార్యదర్శి శ్రీరామమూర్తి రూ.50లక్షల మేర అవినీతి పాల్పడినట్లు అధికారుల విచారణలో తేలినట్లు తెలిపారు.అయినప్పటికీ ఆయనపై ఎలాంటి చర్యలు లేవని కలెక్టరుకు వివరించారు. దీంతో స్పందించిన జిల్లాకలెక్టరు దినేష్ కుమార్ ఈ ఘటనపై విచారణ జరిపించాలని డిపిఒ నారాయణరెడ్డిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కనగాల శ్రీను, జాలాది సురేంద్ర, బెల్లం రంజిత్ , గ్రామస్తులు బాలిశెట్టి నాగేశ్వరావు, తిరుమల శెట్టి శ్రీను, జంజనం వెంకటసుబ్బయ్య, తెలగతోటి జాన్సన్, పెంట్యాల వెంకటేశ్వర్లు, కె.సెల్వం, నాగమల్లేశ్వరావు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న వార్డు మెంబర్లు, గ్రామస్తులు

'వికసిత్ భారత్ సంకల్పయాత్ర'

వెలిగండ్ల : వెలిగండ్ల మండలం రామగోపాలపురం సచివాలయ పరిధిలోని రామలింగాపురం, రామ గోపాలపురం పంచాయతీల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని ఎంపిడిఒ తాతపూడి సుకుమార్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ రంగకృష్ణ , వివిధ శాఖల అధికారులు, సర్పంచి గజ్జల నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
మంగళవారం 23 జనవరి 2024

చీరాల సీటు వెంకటేష్‌దే: మంత్రి మేరుగ

ప్రజాశక్తి-చీరాల

చీరాల వైసిపి సీటు కరణం వెంకటేష్‌దే అని మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. అందరూ గెలిపించుకోవాలని కోరారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని గతంలో రాష్ట్ర ప్రజల సొమ్ము చంద్రబాబు కాజేశారని అన్నారు. సోమవారం చీరాలలో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్రకు ఆయన, ఎంపి నందిగం సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ఐఎంఏ హాలులో ఎమ్మెల్యే కరణం బాలరామకృష్ణమూర్తి, ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బీసీలను టిడిపి బ్యాక్ వార్డ్ క్యాస్ట్, ఓట్ బ్యాంకు వర్గంగానే చూసినదని, జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం బీసీలను బ్యాక్ బోన్ కమ్యూనిటీగా చూసి అభివృద్ధి చేస్తున్నదని అన్నారు. ఎస్సి, ఎస్టి, బిసిలను చంద్రబాబు దారుణంగా మోసం చేశాడని అన్నారు. వైసిపి అభ్యర్థిగా కరణం వెంకటేష్ పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. జిల్లా రాజకీయాల్లో కరణం వెంకటేష్ బాబు క్రియాశీలక నేతగా పనిచేయనున్నారని అన్నారు. ఎంపీ నందిగామ సురేష్ మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు జరిగిన మోసాలను, జగనన్న అధికారానికి వచ్చిన తర్వాత జరిగిన మేలును వివరించేందుకే సాధికార యాత్ర చేపట్టినట్లు తెలిపారు. మంత్రి పదవులు నుంచి నామినేటెడ్ పదవుల వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు జగనన్న ఇస్తున్న ప్రాధాన్యతను గుర్తించాలన్నారు. బీసీలను అక్కున చేర్చుకున్న ఘనత జగనన్న దన్నారు. బీసీలను తెలుగుదేశం పార్టీ ఓట్ బ్యాంకుగా రాజకీయ అవసరాల కోసం మాత్రమే వాడుకున్నదని ఆరోపించారు. ప్రజలకు మేలు చేసే భావాలున్న జగనన్నతో ఎంఎల్ఎ బలరాం రావడం గొప్ప విషయం అన్నారు. ఆయనకు వారసుడుగా వెంకటేష్ ప్రజలకు మేలు చేయనున్నారని అన్నారు. ఎస్సి, ఎస్టి, బిసిలు, పేదలంతా జగన్మోహన్‌రెడ్డి వెంట ఉంటామని అన్నారు. ప్రజల అండ, దేవుని ఆశీస్సులు జగన్మోహన్‌రెడ్డికి ఉన్నాయని అన్నారు. ఇప్పుడు లోకేష్ ని పొగిడే వాళ్ళందరూ 2024 తర్వాత కూడా పొగడ గలరేమో ఆలోచించు కోవాలని అన్నారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ వంటి వారిని ఈ రాష్ట్రం ప్రజలు కోరుకోవడం లేదని అన్నారు. వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ మాట్లాడారు. సంక్షేమ పాలన అందిస్తున్న జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి ఎన్నికలలో గెలిపించాలని కోరారు. సంక్షేమ పాలన కోసం మరోసారి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలని అన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మేరుగ నాగార్జున

పెంపకందారులకు అండగా ఉంటా: పాలేటి

ప్రజాశక్తి-చీరాల

గొర్రెలు మేకల పెంపకందార్ల సంక్షేమాన్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, జీవాలకు అవసరమైన మందులను సక్రమంగా సరఫరా చేయడం లేదని, పెంపకందారుల గ్రూపులకు రుణాలు ఇవ్వకుండా ఆపేశారని గొర్రెలు మేకలు పెంపకం దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి విమర్శించారు. సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా పెద్దబ్బాయి మాట్లాడారు. ఈ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి పాలేటి రామారావు హాజరయ్యారు. ఆయన మాట్లాడు తూ తనకు ఆత్మీయులైన వారి క్యాలెండర్ ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గొర్రెలు మేకలు పెంపకందారులకు అండగా ఉంటానని రామారావు అన్నారు. సంఘ క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బుర్రి ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లాలో పెంపకం దారులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. వాటి పరిష్కారానికి త్వరలో జిల్లాలోని పెంపకందారులతో సమావేశం జరిపి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళతామని చెప్పారు. సమావేశంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి కుర్ర రామారావు, చీరాల మండల నాయకులు మసన వెంకటేశ్వర్లు, దెబ్బకుడి ఎలమంద బుర్ల శీను వెంకట్రావు, మల్లార వెంకటేశ్వర్లు వడ్లమూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి పాలేటి రామారావు, పెద్దబ్బాయి

జగన్‌రెడ్డి పాలనలో ప్రశ్నిస్తే కేసులు: గొట్టిపాటి

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

నియోజకవర్గ పర్యటనలో భాగంగా బల్లికురవ మండలం కె రాజుపాలెం గ్రామంలో సోమవారం ఓ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అంగన్వాడీలను తొలగిస్తూ జగన్ ప్రభుత్వం చర్యలకు దిగడాన్ని తీవ్రంగా ఖండించారు. చలో విజయవాడ కార్యక్రమానికి అంగన్వాడీలు పిలుపునిచ్చిన నేపథ్యంలో, విజయవాడ ధర్నా చౌక్ వద్ద అర్ధరాత్రి వేళ అంగన్వాడీల దీక్షను పోలీసులు భగ్నం చేసి మహిళల పట్ల మగ పోలీసులు దురుసుగా ప్రవర్తించడమే కాక బలవంతంగా పోలీస్ స్టేషన్‌కు తరలించడం దారుణమని, జగన్‌రెడ్డి పాలనలో ప్రశ్నిస్తే కేసులు, ఉద్యమిస్తే కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ ఎమర్జెన్సీ తలపిస్తోందని అన్నారు. అంగన్వాడీ డిమాండ్లకు మద్దతుగా ప్రజల నుంచి సేకరించిన కోటి సంతకాలను జగన్‌రెడ్డికి సమర్పించడానికి విజయవాడ వస్తున్న అంగన్వాడీలపై పాశవికంగా పోలీసులతో దాడి చేయడం పిరికిపంద చర్యగా ఎమ్మెల్యే అభివర్ణించారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడానికి బదులు రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం హిట్లర్ పాలనను తలపిస్తోంది అని ధ్వజమెత్తారు. నిరవధిక నిరాహార దీక్షలు చేస్తున్న దీక్షా శిబిరంపై అర్ధరాత్రి కరెంటు తీసివేసి శిబిరాన్ని కూల్చి, ఆడవాళ్లను కూడా మగ పోలీసులే అరెస్టు చేసి బస్సుల్లో కుక్కి ఎక్కడికి తీసుకువెళ్తున్నారో వారికి చెప్పకుండా గందరగోళం సష్టించి అనాగరికంగా వ్యవహరించారంటే మహిళల పట్ల జగన్ రెడ్డి చిత్తశుద్ధి ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు అన్నారు. అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు చేస్తున్న సమ్మె పూర్తిగా న్యాయబద్ధమైందని, వారికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

టిడిపితోనే దళితులకు న్యాయం: వేగేశన

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల నియోజకవర్గంలో టిడిపిలోకి వలసలు పెరిగాయి. తాజాగా సోమవారం బాపట్ల మండలం తూర్పు పిన్నిబోయినవారి పాలేనికి చెందిన వైసిపి నాయకులు బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో టిడిపిలోకి చేరారు. అదేవిధంగా మండలంలోని బేతపూడి గ్రామానికి చెందిన 60 మంది వైసీపీ నాయకులు టిడిపిలో చేరారు. టిడిపి కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నరేంద్రవర్మ మాట్లాడుతూ వైసిపి అరాచక పాలనలో దళితులకు రక్షణ కరువైందని అన్నారు. టిడిపి ప్రభుత్వంలోనే దళితులకు సముచిత న్యాయం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పిన్నిబోయినవారిపాలెం, బేతపూడి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరినవారితో వేగేశన

బీసీల వెన్ను విరుస్తున్న ప్రభుత్వం

ప్రజాశక్తి-చెరుకుపల్లి

బీసీల వెన్ను విరిచి వారిపై అక్రమ కేసులు బనాయించి అన్ని విధాలా బీసీలను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దివి రాంబాబు పిలుపునిచ్చారు. చెరుకుపల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సోమవారం జయహో బీసీ సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దివి రాంబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను అన్ని రంగాల్లో వెనక్కి నెట్టేసిందని రానున్న ఎన్నికలలో అధికార వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జయహో బిసి కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం బీసీలను రాజకీయంగా అనగదొక్కి అగ్రవర్ణాలకు పెద్ద పీట వేసిందని విమర్శించారు. కార్యక్రమంలో బీసీ నాయకులు జీవి నాగేశ్వరరావు, రేపల్లె నియోజకవర్గం క్లస్టర్ ఇన్‌ఛార్జి పూషడపు కుమారస్వామి, బాపట్ల పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షులు ఉప్పాల సాంబశివరావు, కందుల వెంకటేశ్వరరావు ,నాగుల పున్నారావు, దివి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

32 అంశాలకు కౌన్సిల్ ఆమోదం

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి పురపాలక సంఘ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం హాల్లో పురపాలక సంఘ చైర్మన్ అధ్యక్షతన సోమవారం కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పట్టణంలో చేయవలసిన అభివృద్ధి పనులపై పొందుపరిచిన 32 అంశాల ఆమోదం కోసం సీనియర్ అసిస్టెంట్ అర్జున్‌రావు కౌన్సిల్ సభ్యులకు చదివి వినిపించారు. ఈ 32 అభివృద్ధి అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. అయితే అభివృద్ధి పనులపై అధికార ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యుల మధ్యన వాగ్వాదాలు చోటు చేసుకున్నాయి. ఈ సమయంలో చైర్‌పర్సన్ పోడియం వద్దకు 6వ వార్డు టిడిపి కౌన్సిలర్ గంప రజిని వార్డుల్లోని పలు సమస్యలపై మాట్లాడే అవకాశం కల్పించాలని పట్టుబట్టారు. గత మూడు సంవత్సరాల నుంచి అభివృద్ధి పనుల్లో ప్రతిపక్ష పార్టీ గెలిచిన వార్డుల్లో శూన్యం అన్నారు. అధికార పార్టీ కౌన్సిలర్లు ఆడిందే ఆటగా అధికారులు వ్యవహరించడం ప్రతిపక్ష పార్టీ సభ్యులు గెలిచిన వార్డుల్లో పనులు నిలిపివేయడం మంచి పద్ధతి కాదని, సమావేశాల్లో మాట్లాడే అవకాశం కూడా కల్పించకుండా వ్యహరించడం ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేదా నియంతృత్వంలో ఉన్నామా అని ప్రశ్నించారు. మొత్తం మీద కౌన్సిల్ సమావేశంలో ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్లు సమస్యలపై గళం విప్పారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్‌లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

నేడు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఉదయం 11 గంటలకు జరుగుతుందని ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య తెలిపారు. ఈ సమీక్షలో భాగంగా మండల ఆయా అన్ని శాఖల అధికారులు, గ్రామ ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ హోదాలో ఉన్న సభ్యులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

'టీడీపీతోనే భవిష్యత్తుకు బాటలు'

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి యానాదులు వెన్నెముకగా నిలుస్తున్నారని ఆ పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. వారి భవిష్యత్తుకు బాటలు వేసేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు యానాదులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు. సోమవారం మండల పరిధిలోని నాగరాజుపల్లికి చెందిన 10 యానాది కుటుంబాలు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. వారికి ఎమ్మెల్యే ఏలూరి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యానాదుల భవిష్యత్తుకు తెలుగుదేశం పార్టీ బాటలు వేస్తుందని అన్నారు. యానాదులకు రాజకీయంగా గుర్తింపు తెచ్చిన పార్టీ తెలుగుదేశమే అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మిన్నకంటి రవి, విజయ్ కాంత్, సోమ్లానాయక్, రాజా నాయక్, రాముడు నాయక్, స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ వేధింపులు మానుకోవాలని ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు చిరంజీవి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులపై వేధింపులు మానుకోవాలని కోరుతూ గతంలో అనేకసార్లు ధర్నాలు, నిరసనలు తెలియజేస్తున్నప్పటికీ అసిస్టెంట్ మేనేజర్ తీరు మారకపోవడంతో రిలే నిరాహార దీక్షలు కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం ఆర్టీసీ డిపో సమీపంలో ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో రెండోరోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. సమస్యలు పరిష్కరించే వరకు ఈ రిలే నిరాహార దీక్షలో కొనసాగుతాయని తెలిపారు. అసిస్టెంట్ మేనేజర్ ఉద్యోగ వ్యతిరేక విధానాలు వేధింపులు మానుకోవాలని అన్నారు. రిలే నిరాహార దీక్షలో ఆర్ ఝాన్సీ, కె శేషమ్మ, ఎల్ వెంకటేశ్వర్లు, యువి కొండలు, ఎంఎన్ రావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. వీరికి ఎంప్లాయీస్ యూనియన్ బాపట్ల జిల్లా కమిటీ తరఫున అభినందనలు తెలిపారు. వై శ్రీనివాసరావు, వై నరసింహారావు, పి సురేష్, కార్మికులు పాల్గొన్నారు.

గుండెపోటుతో టీ మాస్టర్ మృతి

ప్రజాశక్తి-చీరాల

గుండెపోటుతో టీ మాస్టర్ మృతి చెందిన సంఘటన చీరాల గడియార స్తంభం సెంటర్లో సోమవారం చోటుచేసు కుంది. స్థానికులు అందించిన వివరాలు మేరకు చీరాల గడియార స్తంభం సెంటర్లో ఓ హెూటల్లో టీ మాస్టర్‌గా పనిచేస్తున్న పసుపులేటి వేణు(46) టౌన్ హాల్ షాపుల వద్ద ఉన్న సమయంలో ఒక్కసారిగా గుండెపోటు రావడంతో కుర్చీలో కుప్పకూలిపోయాడు. దీంతో చుట్టుపక్కల వారు వెంటనే 108 సమాచారం ఇవ్వగా అప్పటికే వేణు మృతి చెందారు. ఒకటో పట్టణ ఎస్ఐ జానీ బాషా సంఘటన స్థలానికి చేరుకొని మృతుడు వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకి సమాచారం అందజేశారు. ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆనందబాబు పరామర్శ

ప్రజాశక్తి-భట్టిప్రోలు (అమృతలూరు)

అమృతలూరు మండలం, మోపర్రు గ్రామానికి చెందిన కొప్పుల ప్రవీణ్(35) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుల కుటుంబాన్ని సోమవారం తెలుగుదేశం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు పరామర్శించి కుటుంబానికి భరోసాని ఇచ్చారు. అలాగే వేమూరు మండలం కోడిపరు గ్రామానికి చెందిన గురించి పల్లి వీరయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతుండగా ఆయనను పరామర్శించారు. అలాగే వేమూరు నియోజకవర్గంలో పలు గ్రామాల్లో ఆనందబాబు పర్యటించారు. ఆయన వెంట నియోజకవర్గంలోని ఆయా మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

అంగన్‌వాడీలను వెంటనే విడుదల చేయాలి

- అక్రమ అరెస్టులను ఖండించండి
- సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

న్యాయమైన డిమాండ్ల సాధనకు చలో విజయవాడ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్ వాడీ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయటం దారుణమని, వారిని వెంటనే విడుదల చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ ఓ ప్రకటనలో కోరారు. గత 42 రోజులుగా రాష్ట్రంలో అంగన్ వాడీ కార్మికులు చట్టబద్ధంగా, శాంతియుతంగా సమ్మె చేస్తున్నారని, ఆరు సార్లు ప్రభుత్వం చర్చలు జరిపినా వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించలేదన్నారు. అంతిమంగా కోటి సంతకాలతో జగనన్నకు చెబుదామని అంగన్‌వాడీ కార్మికులు చలో విజయవాడకు బయలుదేరారని, వారిని మార్గమధ్యలోనే అరెస్టు చేశారన్నారు. కొంతమందిని హౌస్ అరెస్టులు చేశారని, ప్రకాశం జిల్లాలో దాదాపు 22 స్టేషన్ల పరిధిలో ఒంగోలు 1 టౌన్, 2 టౌన్ల పోలీస్ స్టేషన్లలో మద్దిపాడు, గిద్దలూరు, మార్కాపురం, చీమకుర్తి, దోర్నాల, యర్రగొండపాలెం, దొనకొండ, త్రిపురాంతకం ,ముండ్లమూరు, కనిగిరి, వెలిగండ్ల, కొండపి, తాళ్లూరు, సింగరాయకొండ, టంగుటూరు పోలీస్ స్టేషన్‌లలో నిర్బంధించారన్నారు. విజయవాడ, గుంటూరు జిల్లా నల్లపాడు పోలీస్‌స్టేషన్లలో అరెస్టులు చేసి నిర్బంధించటం చాలా అన్యాయమని, ఈ అరెస్టులను సిపిఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వారి న్యాయమైన కోరికలను ప్రభుత్వం పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, వారి వినతుల్ని తీసుకోవాలని కోరారు.

పారదర్శకంగా తుది ఓటర్ల జాబితా

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల తుది జాబితాను కలెక్టర్ పి.రంజిత్‌బాషా సోమవారం విడుదల చేశారు. ప్రచురించిన ఓటర్ల తుది జాబితా విడుదలపై సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల తుది జాబితాను అత్యంత పారదర్శకంగా రూపొందించామన్నారు. జిల్లాలో పురుష ఓటర్లు 6,22,526 ఉండగా, మహిళా ఓటర్లు 6,52,941 ఉన్నారన్నారు. 73 మంది ఇతర ఓటర్లు ఉన్నారన్నారు. మొత్తంగా జిల్లాలో 12,75,540 మంది ఓటు హక్కు పొంది ఉన్నారని వివరించారు. జిల్లాకు వచ్చిన ఈవీఎంలు, కంట్రోల్ యూనిట్లు, వివిప్యాట్స్ యంత్రాలన్ని రాజకీయ పార్టీల సమక్షంలో మొదటి దశ పరిశీలన ప్రక్రియ పూర్తయిందన్నారు. జిల్లాలో 1,510 పోలింగ్ కేంద్రాలు ఉండగా, అందులో విద్యుత్, తాగునీరు, ర్యాంప్ వంటి సౌకర్యాలు కల్పించామన్నారు. ఎన్నికల కమిషన్

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

మార్గదర్శకాల మేరకు అన్ని సిద్ధం చేశామన్నారు. ప్రత్యేక సంక్షిప్త ఓటర్ల సవరణ జాబితా రూపొందించే క్రమంలో ఇంటింటా సర్వే సమర్థంగా పూర్తి చేశామని తెలిపారు. రాజకీయ పార్టీల నుంచి వచ్చిన 39,754 ఫిర్యాదులను స్వీకరించి సమగ్రంగా విచారణ జరిపించామన్నారు. అత్యంత పారదర్శకతతో విచారణ పూర్తి చేసి దరఖాస్తులన్నీ పరిష్కరించామన్నారు. గతేడాది జనవరి ఆరవ తేదీ నుంచి ఇప్పటివరకు 1,84,292 దరఖాస్తులు నమోదయ్యాయన్నారు. 1,55,426 దరఖాస్తులను విచారించామన్నారు. మిగిలిన 28,547 దరఖాస్తులు తిరస్కరించామన్నారు. తప్పుడు ఫిర్యాదులు చేసిన వారిని గుర్తించి ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకున్నామన్నారు. పర్చూరు నియోజకవర్గంలోనే అత్యధికంగా దరఖాస్తులు నమోదయ్యాయని వివరించారు.

పర్చూరు నియోజకవర్గంలో తప్పుడు ఫిర్యాదులు చేసిన వారిని గుర్తించి కేసులు నమోదు చేశామని ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. పోలీస్ వ్యవస్థ ప్రతిష్టాత్మకంగా వ్యవహరించిందని వివరించారు. పర్చూరు ఈఆర్ఓ ఫిర్యాదు మేరకు 58 మందిపై 16 కేసులు నమోదు చేశామని, ఛార్జ్ షీట్ వేశామని తెలిపారు. వారందరికీ నిబంధనల మేరకు 41a నోటీసులు జారీ చేశామన్నారు. అత్యంత పకడ్బందీగా విచారణ జరిపి ఎన్నికల కమిషన్‌కు నివేదించామన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ, ఆరు నియోజక వర్గాల ఈఆర్ఓలు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా తయారీలో

ఫిర్యాదులు, అభ్యంతరాలను పరిష్కరించాం

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాజకీయ పార్టీలు, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని అన్ని దరఖాస్తులు పరిష్కరించామని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా ప్రక్రియపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్‌లో సమావేశం జరిగింది. ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా ప్రక్రియలో ఇంటింటా సర్వే సమర్థంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఓటర్ల జాబితాలో తప్పులు, పొరపాట్లు, చిరునామాల మార్పు, మతుల తొలగింపు సవరణ కొరకు బిఎల్ ఓ లు ఇంటింటికి వెళ్లి విచారించారన్నారు. రాజకీయ పార్టీల నుంచి 39,754 ఫిర్యాదులు వచ్చాయని వాటిని సమగ్రంగా పరిశీలించామన్నారు. అత్యంత పారదర్శకంగా ఓటర్ల తుది జాబితా రూపొందించి ప్రచురించామన్నారు.

బతికున్న ఓటర్లను మృతి చెందిన ఓటర్లుగా చూపిన వ్యక్తులను గుర్తించామని జిల్లా కలెక్టర్ చెప్పారు. నకిలీ ధ్రువపత్రాలతో ప్రభుత్వ యంత్రాంగాన్ని పక్కదోవ పట్టించిన వారిని గుర్తించి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నామన్నారు. జాబితాలో మతులను తొలగించాలని పర్చూరు నుంచి అధికంగా దరఖాస్తులు వచ్చాయన్నారు. పర్చూరులో 58 మందిపై 16 కేసుల నమోదు చేసి ఛార్జ్‌షీట్ దాఖలు చేశామన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు సదరు వ్యక్తులకు నోటీసులు ఇచ్చామన్నారు. ఓటర్ల జాబితాలో తప్పులు,పొరపాట్లు ఉంటే ఎప్పుడైనా ఫిర్యాదులు చేయవచ్చన్నారు. ఎన్నికల సమయంలో అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసే పది రోజుల ముందు వరకు ఓటర్ల నమోదు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పర్చూరు నియోజకవర్గంలో ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపామని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. పర్చూరు, మార్టూరు, కారంచేడు మండలాలలోని పోలీస్ స్టేషన్ పరిధిలో కేసులు నమోదు చేశామన్నారు.

సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పి వెంకటరమణ, ఈఆర్వోలు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు, కాంగ్రెస్, బిఎస్పి, వైసిపి, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

'స్పందన' అర్జీలు పరిష్కరించండి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్పందనలో వచ్చిన ప్రతి అర్జీని ఖచ్చితంగా పరిష్కరించాలని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో "స్పందన", "డయల్ యువర్ కలెక్టర్" కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీకరించారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ కె. శ్రీనివాసులు, డిఆర్‌ఓ ఆర్. శ్రీలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఝాన్సీలక్ష్మి పాల్గొన్నారు.

అర్జీలను తక్షణమే పరిష్కరించాలి

బాపట్ల జిల్లా: స్పందనలో వచ్చిన అర్జీలను అధికారులు విచారించి తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. స్పందన కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో జరిగింది. కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సురేష్‌కు సత్కారం

సురేష్‌ను సత్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-శింగరాయకొండ

రాష్ట్ర మున్సిపల్ మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను శనివారం నాడు ఘనంగా సత్కరించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ నాయకులు షేక్ సుల్తాన్ గృహప్రవేశ సందర్భంగా సోమరాజుపల్లి పంచాయతీలోని పకీరుపాలెంకు మంత్రి సురేష్ వచ్చారు. ఈ సందర్భంగా సుల్తాన్ ఆధ్వర్యంలో సురేష్‌కు ఘన స్వాగతం పలికి సత్కరించారు. బాపట్ల జిల్లా వేమూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వరికూటి అశోక్‌బాబు కూడా ఈ కార్యక్రమానికి వచ్చారు. ఆయనను కూడా సుల్తాన్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, మండల అధ్యక్షులు సామంతుల రవికుమార్‌రెడ్డి, యన్నాబత్తిన వెంకటేశ్వర్లరావు, షేక్ పటేల్, సలీంబాషా, షేక్ సలీం, పాకనాటి సుబ్బారెడ్డి, డాక్టర్ యన్నాబత్తిన కార్తీక్ పాల్గొన్నారు.

'మార్కాపురం'లో 2,12,070 మంది ఓటర్లు

ప్రజాశక్తి-మార్కాపురం

త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలకు ఓటర్ల జాబితా సిద్ధమైంది. మార్కాపురం నియోజకవర్గ ఓటర్ల తుది జాబితాను సబ్ కలెక్టర్ రాహుల్ మీనా విడుదల చేశారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండలాల వారీగా వివరాలు వెల్లడించారు. మార్కాపురం నియోజకవర్గ వ్యాప్తంగా 2,12,070 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. వీటిలో కొత్తగా దరఖాస్తులు చేసుకున్న వారిలో అర్హత కలిగిన వారికి ఓటుహక్కు కల్పించడం జరిగిందన్నారు. వీరిలో పురుషులు 1,06,777 కాగా మహిళా ఓటర్లు 1,05,288 మంది ఉన్నారన్నారు. మార్కాపురం మున్సిపాలిటీలో 55305, మార్కాపురం మండలంలో 41207, తర్లుపాడు మండలంలో 25936, కొనకనమిట్ల మండలంలో 38072, పొదిలి మండలంలో 22283, పొదిలి నగర పంచాయతీలో 29267 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించారు.

అంగన్‌వాడీ ఉద్యమంపై దమనకాండ

సిఐటియు జిల్లా కమిటీ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

అంగన్‌వాడీ ఉద్యమంపై ప్రభుత్వ దమనకాండ దుర్మార్గమని, అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, ఉపాధ్యక్షులు జివి.కొండారెడ్డి డిమాండ్ చేశారు. గత 42 రోజుల నుంచి అంగనవాడీ కార్యకర్తలు చట్టబద్ధంగా చేస్తున్న సమ్మెపై ప్రభుత్వం మహిళలని చూడకుండా అర్ధరాత్రి దుర్మార్గంగా విద్యుత్ ఆపేసి విజయవాడ ధర్నా చౌక్‌లో నిద్రపోతున్న వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ అక్రమంగా అరెస్టు చేశారన్నారు. మచిలీపట్నం ఏలూరు వంటి సుదీర ప్రాంతాలకు తరలించడాన్ని ఖండించారు. ప్రకాశం జిల్లాలో 18 స్టేషన్లలో విజయవాడ, ఇతర ప్రాంతాలలో నాలుగు స్టేషన్‌లలో జిల్లా అంగన్వాడీలను రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన వారందరినీ అరెస్ట్ చేయటాన్ని వారు ఖండించారు. ప్రభుత్వం నిరంకుశ పద్ధతులు మాని అంగన్‌వాడీ వర్కర్స్ న్యాయమైన సమస్యలను పరిష్కరించటానికి కృషి చేయాల న్నారు. నిర్బంధ చర్యల ద్వారా ఉద్యమాన్ని అణచాలనుకుంటే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని, అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. రాష్ట్రంలో సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్‌టియు అనుబంధ సంఘాలు దాదాపు ఆరు ఏడు నెలల నుంచి ప్రభుత్వం దృష్టికి పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరుతూ ప్రభుత్వానికి వివిధ రూపాలలో వారి నిరసనను తెలిపారన్నారు. అంగన్‌వాడీల పట్టుదల ముందు ప్రభుత్వం ఏమీ చేయలేక ఎస్మా చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. తాజాగా ఉద్యోగాలు తొలగించి కొత్తవాళ్లను తీసుకుంటామని, చేరిన వాళ్లకు పదోన్నతులు ఇస్తామని భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు. ఈ విధమైన చర్యలను సిఐటియు తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా భేషజాలకు పోకుండా అంగన్‌వాడీలకు వేతనాలు పెంచి సమస్యను సానుకూలంగా పరిష్కరించుకోవాలని వారు కోరారు. లేకపోతే మొత్తం కార్మిక వర్గం, ఉద్యోగులు, ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బంద్‌ను విజయవంతం చేయండి

చెరుకుపల్లి: అంగన్వాడీ కార్యకర్తల అక్రమ తొలగింపు ఉత్తర్వులకు నిరసనగా బుధవారం రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షుడు సిహెచ్.మణిలాల్ పిలుపునిచ్చారు. అంగన్వాడీ కార్యకర్తల చలో విజయవాడ కార్యక్రమంలో భాగంగా ఇచ్చిన పిలుపుమేరకు తరలివెళ్లిన కార్యకర్తలను వచ్చే దారిలోనే అడ్డుకొని ఎక్కడికక్కడ పోలీస్‌స్టేషన్లకు తరలించారన్నారు. సిఐటియు తదితర నాయకులను జిల్లాల వెంబడి బస్సులలో తిప్పుతూ వారిని ఇబ్బందులకు గురిచేశారని చెప్పారు. ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తూ సామాన్య అంగన్వాడీ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసే విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. దీనికి నిరసనగా బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్మిక సంఘాల బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.